DD9 వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం, డిసెంబర్ 22, 2025

# పరమానందకరం.. కూర్మావతార దర్శనం

**భద్రాద్రిలో వైభవంగా అధ్యయనోత్సవాలు**
**నేడు వరాహావతార అలంకారంలో భక్తులకు దర్శనం**

భద్రాచలం లోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో శ్రీ వైకుంఠ ఏకాదశి ప్రయుక్త అధ్యయనోత్సవాలు రెండో రోజు కూడా వైభవంగా జరిగాయి . ముందుగా ఉత్సవ మూర్తులకు ఆళ్వార్లకు అంతరంగిక ప్రత్యేక స్నపనం నిర్వహించారు. రెండోవ రోజు కూర్మా అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ముందుగా స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి నిత్య కల్యాణ మండప వేదిక వద్దకు తీసుకువచ్చారు. ఈ సమయంలో విశ్వక్సేన పూజ ,పుణ్యహవచనం కవితర పూజ కార్యక్రమాలు నిర్వహించారు.

భద్రాచలం, ( డిడి 9 వార్త )

2 లో





## ఏజెన్సీలోని చట్టాలన్నీ నిర్వీర్యం

# సె(హె)ల్ టవర్

- అగ్ర సంస్థలకు అనుమతులివ్వడంలో అధికారుల అత్యుత్సాహం
- ప్రజా పాలన రాజ్యంలో ప్రజలకు తీరని అన్యాయం
- పైసలు ఉంటే ఏ పత్రాలకైనా పర్మిషన్స్
- ప్రజా ఆరోగ్యాన్ని ఫణంగా పెట్టి ధనంపై దృష్టి
- కాసులకు కక్కుర్తి పడి కర్తవ్యాన్ని మరచి వ్యవహారం
- ఏజెన్సీ చట్టాలను అతిక్రమించి సెల్ టవర్లకు అనుమతులు
- ప్రభుత్వ అధికారులపై ప్రజలకు సన్నగిల్లుతున్న నమ్మకం
- అవినీతి పరులకు అడ్డాగా మారిన ఏజెన్సీ గడ్డ

11 లో

ఏజెన్సీలో అవినీతికి అంతేలేకుండా పోయింది. ప్రజల ప్రమేయం లేకుండా అధికారులు అగ్ర సంస్థలకు అడ్డగోలు అనుమతులు ఇస్తూ ఏజెన్సీ చట్టాలకు తూట్లు పొడుస్తున్నారని అధికారులపై అభియోగాలు వినిపిస్తున్నాయి. అధికారుల అండతో ఏజెన్సీని ఏలుతూ అమాయకపు ప్రజలను వెర్రి వాళ్లను చేస్తూ వారిని దోచుకుంటూ వారిపై పెత్తనం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్థానికుల అభిప్రాయాలతో సంబంధం లేకుండా అగ్ర సంస్థలకు లబ్ధి చేకూర్చే విధంగా స్థానిక అధికారులు వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తుందని దుయ్యబట్టారు. చర్ల మండల కేంద్రంలో బస్టాండ్ రోడ్డులో గల అయ్యప్ప హోటల్ వెనుక అది కూడా పెట్రోల్ బంక్(hp) పక్కనే సెల్ టవర్ నిర్మించడం ఏమిటని, ప్రతిరోజు వేల సంఖ్యలో ప్రజలు సంచరిస్తూ ఉండే ప్రదేశంలో ప్రధానంగా జనావాసాల మధ్యలో సెల్ టవర్ నిర్మాణాలు ఎలా సాధ్యమని ఆక్షేపిస్తున్నారు. ఏజెన్సీలోని 1/70 చట్టాన్ని నిర్లక్ష్యం చేస్తూ పెసా(pesa)చట్టాన్ని పక్కనపెట్టి గ్రామ సభ తీర్మాణం చేయకుండా నిబంధనలను తుంగలో తొక్కి ఇష్టానుసారంగా అనుమతులను ఇవ్వడం వెనుక ఉన్న సారాంశం ఏమిటని ఇలాంటి అవినీతి అధికారులను తక్షణమే తొలగించాలనే డిమాండ్ వినిపిస్తోంది..

- చర్ల, (డిడి 9 వార్త )

---

# కొత్త సర్పంచులకు సమస్యల స్వాగత తోరణం

- సర్పంచులను స్వాగతిస్తున్న నిధుల లేమి
- స్పెషలాఫీసర్ల పాలనలో అస్తవ్యస్తం
- రెండేళ్లుగా వెనుకబడిన అభివృద్ధి
- కనీస సౌకర్యాలు లేని పంచాయతీ లు
- గ్రామాల్లో తాండవిస్తున్న సమస్యలు
- సమస్యల వలయంలో గ్రామపంచాయతీలు
- నూతన సర్పంచులకు సవాల్ గా మారనున్న ప్రజాపాలన
- 15వ ఆర్థిక సంఘం నిధులు ప్రభుత్వ సహకారం పైనే సర్పంచుల ఆశలు
- నేడు కొలువుదీరనున్న కొత్త పంచాయతీ పాలకవర్గాలు
- బాధ్యతలు చేపట్టనున్న 146 మంది కొత్త సర్పంచులు





4 లో

డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో : నూతనంగా ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యులకు పంచాయతీల్లో పేరుకుపోయిన సమస్యలు స్వాగతం పలుకుతున్నాయి. నేడు రాష్ట్రంలోని అన్ని గ్రామపంచాయతీల్లో పాలకవర్గాలు ప్రమాణ స్వీకారం చేపడుతున్న నేపథ్యంలో పాలకవర్గాలు ఆందోళన చెందుతున్నాయి. పల్లెల్లో ప్రజానీకం కొత్త పాలకవర్గాల పైన గంపెడు ఆశ పెట్టుకున్నారు. పేరుకుపోయిన సమస్యలు పరిష్కార దిశలో పాలకవర్గాలు కృషి చేస్తాయని ఆశిస్తున్నారు. ఈనెల 22న కొత్త సర్పంచులు, వార్డు మెంబర్లు ప్రమాణస్వీకారం చేయనుండడంతో తమ సమస్యలు ఇకనుండి పరిష్కార దిశలో నడుస్తాయని అనుకుంటున్నారు.

# రోగాలకు నిలయంగా గోదావరిఖని ప్రాంతం!

- రామగుండం పారిశ్రామిక ప్రాంత మనుగడ ప్రశ్నార్థకం
- కాలుష్యం కోరల్లో ప్రజానీకం
- కాలుష్యన్ని నిర్మూలించే ఫ్లూ గ్యాస్ డీసల్ఫేరైజేషన్ (FGD) వ్యవస్థలను ఏర్పాటు చేయాలి

10 లో

## జీ రామ్ జీ బిల్లు పై నిరసన

- ఎంజీఎన్ఆర్ఈజిఏ పేరు మార్పును అంగీకరించం : పొదెం వీరయ్య
- పథకాల పేర్లు మార్చితే ప్రజల ఆకలి తీరదు
- డా.మన్మోహన్ సింగ్ సంక్షేమ పథకాన్ని కించపరిచే కుట్ర : తోట దేవీ ప్రసన్న

11 లో



# ముస్లిం ఐక్య సంఘం ఆధ్వర్యంలో మస్జీద్ ప్రారంభోత్సవ గోడ పత్రిక ఆవిష్కరణ

**బోనకల్,డిసెంబర్21,(డీడీ 9వార్త):**

ముస్లిం ఐక్య సంఘం ఆధ్వర్యంలో ముష్టికుంట్ల గ్రామంలో కొత్తగా నిర్మించిన మసీద్ ప్రారంభోత్సవ సందర్భంగా గొప్ప ధార్మిక సభను ఏర్పాటు చేస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మౌలానా షేక్ ముజాహిద్ ఆదివారం జానకిపురం గ్రామం లో ఏర్పాటు చేసిన మండల స్థాయి సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా గోడపత్రిక,కరపత్రికలను ఆవిష్కరణ చేశారు. ఈ ధార్మిక సభకు ముఖ్య అతిథులుగా మహారాష్ట్ర నుండి శేకుల్ హదీస్ జామియా ఇస్లామీయ ఇషాఅతుల్ ఉలూమ్ హజరత్ మౌలానా రిజ్వానుద్దీన్ సాహెబ్ మారుఫి,తెలుగు ప్రసంగీకులు హజరత్ మౌలానా అబ్దుల్ ముస్తఆన్ సాహెబ్ వస్తున్నట్లు తెలిపారు. ఈ సభను పూర్తిస్థాయిలో విజయవంతం చేయుటకు మండలం నుంచి ముస్లిం ప్రజానీకం పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ గౌసుద్దీన్, మండల అధ్యక్షుడు షేక్ మహబూబ్ పాషా, సెంట్రల్ కమిటీ సభ్యులు షేక్ జానీ మియా, మండల కో ఇన్చార్జి సయ్యద్ మాధార్ సాహెబ్ , ఖాసిం,అన్ని మసీదుల మజీద్ కమిటీల అధ్యక్షులు,కమిటీ సభ్యులు,మత పెద్దలు పాల్గొన్నారు.

# గంగారంసమీపంలో ఘోరరోడ్డు ప్రమాదం..!!

- **ప్రాణాలమీదకు తెచ్చిన వేగంగ బైకునడపటం,,,**
- **పెట్రోల్ బంకు సమీపంలొ రెండుబైకులు డీ,,**
- **ఆటోలొ క్రేతగాత్రలను తాడ్వా యి పి హెచ్ సి కి తరలింపు,,**
- **ఓకరు సీరియస్ మరొకరికి గాయలు,,**
- **తాడ్వాయిలొ చికిత్స చేసి ములుగుకు తరలింపు,,**

**ఏటూరునాగారం క్రైం**
**డిడి9 వార్త డిశంబర్ 21**

బైకులు వేగంగా నడుపుతు అదుపుతప్పి డికొన్నసంఘటన గంగారం సమీపంలొ చోటుచేసుకుంది, గ్రామస్తులు, ప్రయణికులు తెలిపిన విషయం ఆదివారం రోజు అయినందున కాటాపురంలొ అంగడి (సంత) జరుగుతుంది ఈక్రమంలొ గంగారం నుంచి విక్రం అనె యువకుడు కాటాపురంలొ అంగడికి వెల్లివస్తున్నాడు, అచ్చయ్య అనెవ్యక్తి ఊరిలో నుంచి బంకువద్దకు వస్తున్నాడు చీకటి అయినందున బైకులు అదుపుతప్పి డికొన్నాయి, ఇద్దరికి తీవ్రగాయాలతొ రోడ్డుకు ఇరువైపుల కిందపడ్డారు అచ్చయ్య అనెవ్యక్తి కిందపడి తలకుబలమైన గాయమై చెవులోనుంచి రక్తస్రావం జరిగి స్రుహకోల్పోయడు, కాటాపురంకు చెందిన ఓ యువకుడు ఆటొనడుపుతు తాడ్వాయికి వెల్తుండగా అతను సేవలందించి క్షేతగాత్రులను ఆసుపత్రికి చేర్చాడు, వైద్యాధికారి చికిత్సచేశారు ఇద్దరిలొ ఒకరికి సీరియస్ ఉండగా ములుగుకు అంబులేన్స్ లొతరలించారు, గంగారంలొ ఆందోళన నెలకుంది, డిశంబర్ నెలకారులొ ఈసంఘటన జరగడం అందరిని ఆందోళనకు గురుచేసింది, ఘోోరమైన రోడ్డుప్రమాదం జరగడం ఈ ఏరియాలొ ఇదెమొదటిసారని అంటున్నారు, ఈవిషయం చుట్టుపక్కల గ్రామాలలొ తెలవడం మూలంగా గిరిజనగ్రామాలలొ ఆందొళన నెకుంది,



# రోడ్డు ప్రమాదంలో మంథని కి చెందిన ఒకే కుటుంబ సభ్యులకు తీవ్ర గాయాలు

- **ఇద్దరి పరిస్థితి విషమం**

**మంథని డిసెంబర్ 21 (డిడి 9 వార్త);**

ప్రమాదంలో మంథని కి చెందిన ఒకే కుటుంబ సభ్యులకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో ఇద్దరు పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. స్థానికుల కథనం ప్రకారం మంథని పట్టణానికి చెందిన పెంద్రు సుమంత్ రెడ్డి తన పెద్ద కూతురు జన్మదినాన్ని పురస్కరించుకొని భూపాలపల్లి జిల్లాలోని రామప్ప, మేడారం జాతరకు కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం ఉదయం బయలుదేరారు. భూపాలపల్లి జిల్లా కాటారం మండలం బస్వాపూర్ టోల్గేట్ దాటిన తర్వాత ప్రమాదవశాత్తు కారు పల్టీ కొట్టింది. కారులో ప్రయాణిస్తున్న సుమంత్ రెడ్డి భార్య శృతికి, పెద్దకూతురు సహస్వికాకు చిన్న



కూతురు అనుష్కకు సుమంత్ రెడ్డి అక్క తుమ్మల సౌజన్య రెడ్డికి ఆమె కూతురు అభిషేకిత రెడ్డికి గాయాలయ్యాయి. కారు వెనుక భాగంలో కూర్చున్న సౌజన్య రెడ్డి సుమంత్ రెడ్డి పెద్ద కూతురు కు తలకు తీవ్రంగా దెబ్బ తగలడంతో వారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. సుమంత్ రెడ్డి భార్య శృతి చిన్నకూతురు కోడలుకు సుమంత్ రెడ్డికి స్వల్ప గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు హుటాహుటిన హన్మకొండ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి వారికి చికిత్స అందిస్తున్నారు.

**పుట్టినరోజున కుటుంబంలో విషాదం**

తన కూతురు పుట్టిన రోజును ఘనంగా జరుపుకునేందుకు సుమంత్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి మేడారం జాతరకు వెళుతుండగా కారు ప్రమాదం జరిగి కుటుంబ సభ్యులకు తీవ్ర గాయాలు కావడంతో ఆ కుటుంబం తీవ్ర విషాదంలో కూరుకుపోయింది. కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా జన్మదిన వేడుకలు జరుపుకుందామని, వెళుతుండగా, విధి వంచించి జరిగిన కారు ప్రమాదం తీవ్ర గాయాల పాలై ఇద్దరు పరిస్థితి విషమంగా ఉండడంతో వారి కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. వారిని పరామర్శించేందుకు మంథని మున్సిపల్ చైర్మన్ పెంద్రు రమా సురేష్ రెడ్డి, కిసాన్ సెల్ పెద్దపల్లి జిల్లా చైర్మన్ ముస్కుల సురేందర్ రెడ్డి. నారాయణరావు తదితరులు ఆసుపత్రికి తరలి వెళ్లారు.

# పరమానందకరం ... కూర్మావతార దర్శనం

- **భద్రాద్రిలో వైభవంగా అధ్యయనోత్సవాలు**
- **నేడు వరాహావతార అలంకారంలో భక్తులకు దర్శనం**

**భద్రాచలం, డిసెంబర్ 21 ( డిడి 9 వార్త )**

భద్రాచలం లోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో శ్రీ వైకుంఠ ఏకాదశి ప్రయుక్త అధ్యయనోత్సవాలు రెండో రోజు కూడా వైభవంగా జరిగాయి . ముందుగా ఉత్సవ మూర్తులకు ఆళ్వార్లకు అంతరంగిక ప్రత్యేక స్నపనం నిర్వహించారు. రెండోవ రోజు కూర్మా అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ముందుగా స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి నిత్య కల్యాణ మండప వేదిక వద్దకు తీసుకువచ్చారు. ఈ సమయంలో విశ్వక్సేన పూజ ,పుణ్యహావచనం కవితర పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కూర్మావతార రూపుడైన రామయ్యను మేళతాళాలు, భక్తుల కోలాటాలు , వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య మిథిలా స్టేడియం లోని అధ్యయన వేదిక వద్దకు తీసుకువచ్చారు. భక్తులు రామనామ సంకీర్తనలతో కూర్మావతారంలో దర్శనమిచ్చిన స్వామి వారిని చూసి భక్తులు పరవశించిపోయారు.ఇదిలా ఉండగా దేవస్థను ఆధ్వర్యంలో



తొలిసారిగా జాతరలను బాగాస్వామ్యం చేసిన క్రమంలో ఆదివారం నాడు లైన్స్ క్లబ్ వారు సీతారామచంద్ర స్వామికి పట్టు వస్త్రాలు , స్వామి వారికి ప్రత్యేక పూల అలంకరణ, ప్రసాదాలు సమర్పించారు తిరువీధి సేవలో నీరాజనాలు పలికి హారతులు అందించారు. మండపంలో ఏర్పాటుచేసిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. పూజా కార్యక్రమాల్లో ఆలయ ఈవో దామోదర్ రావు , ఆలయ ప్రధాన అర్చకులు పొడిచేటి సీతారామానుజచార్యులు , స్థానాచార్యులు స్థలసాయి, వేద పండితులు గుదిమెళ్ళ మురళీకృష్ణ చార్యులు ఆలయ సిబ్బంది, లైన్స్ క్లబ్ నిర్వాహకులు పాల్గొన్నారు. నేడు వరాహావతారంలో స్వామివారి దర్శనం లభిస్తుంది.

**డిసెంబర్ 22 న వరాహావతారం**

ప్రజా సృష్టి చేద్దామనుకున్న స్వాయంభువుని, బ్రహ్మదుల మొర విన్న నారాయణుడు నీటిలో మునిగిఉన్న భూమిని బయటికి తీయడానికి వరాహావతారాన్ని ధరించాడు. భూమిని తన కోరలతో పైకెత్తు తాడు ఈ కార్యంలో ఆటంకం కలిగించిన లోకకంటకుడైన హిరణ్యాక్షుడు అనే రాక్షసుడుని సంహరించి భూమిని రక్షిస్తాడు. రాహు గ్రహ బాధలున్న వారు ఈ అవతారాన్ని దర్శించే బాధ విముక్తులవుతారని ప్రతీతి.

# బోడుప్పల్‌లో ఇందిరమ్మ ఇల్లు భూమిపూజ కార్యక్రమం

**బోడుప్పల్,డిసెంబర్ 21,(డిడి9 వార్త):**

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ సర్కిల్-12వ డివిజన్‌లో నిర్వహించిన ఇందిరమ్మ ఇల్లు భూమిపూజ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మెడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శౌటకూర వజ్రేశ్ యాదవ్,బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ స్థానిక మాజీ కార్పొరేటర్ బొమ్మక్ కల్యాణ్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అలాగే మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాకు ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్ , దానగల్ల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలవుతున్న ఇందిరమ్మ ఇల్లు - రూ.5 లక్షల గృహ సహాయం పథకం పేద, నిరుపేద కుటుంబాలకు ఒక గొప్ప ఆశాకిరణమని పేర్కొన్నారు. స్థలం ఉండి, ఇల్లు నిర్మించుకునే ఆర్థిక స్తోమత లేని ప్రతి అర్హ కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా ముఖ్యమంత్రితో సమన్వయం చేస్తూ క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా పనిచేస్తున్న నాయకుడిగా వజ్రేశ్ యాదవ్ సేవలు ప్రశంసనీయమని ఈ సందర్భంగా పలువురు అభినందించారు. అలాగే బోడుప్పల్ ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుండే బొమ్మక్ కల్యాణ్ కుమార్, ఇందిరమ్మ ఇల్లు వంటి సంక్షేమ పథకాల విజయవంతమైన అమలుకు కీలక పాత్ర



పోషిస్తున్నారని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాజీవ్‌నగర్ ఫేజ్-2 అధ్యక్షుడు నరేందర్, కాలనీ వాసులు బషీర్, మధు, అంబేద్కర్ నగర్ ఫేజ్-3 అధ్యక్షుడు యాదగిరి, ప్రధాన కార్యదర్శి సత్యంచారి, క్యాషియర్ మురళి, జాయింట్ సెక్రటరీ పి. రాహుల్, యాకూబ్, లక్ష్మయ్య, ఉత్తమ్, అజయ్, నాగయ్య, సందీప్, అరుణ్, శ్రీకాంత్, ఉదయ్, కె. అజయ్, రోషన్, నాగరాజ్, జంగయ్య, రాము తదితరులు పాల్గొన్నారు. అలాగే అంబేద్కర్ నగర్ కాలనీ అధ్యక్షుడు ఊరటి మహేష్, ప్రధాన కార్యదర్శి రహీం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఇందిరమ్మ ఇల్లు కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో కాలనీ వాసులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బయక్కపేట ఆశ్రమం...విద్యాప్రగతికి నిదర్శనం..!!

- ఏ గొత్తెగూడెంలో చూసినా అక్షర జ్ఞానం కలిగిన విద్యార్థులు,
- ములుగుజిల్లాలో ఇదిరెండో పాఠశాలగ కృషి,,
- మొదటగా నమోదైన బీరెల్లి-రంగాపురం ఆశ్రమం,,
- తాగునీరు, పరిశుభ్రతఆరోగ్యం ఆట,పాఠలు,క్రీడల్లొ విజేతలు
- హెడ్మాస్టర్ ,ఉపాద్యాయుల కృషి మరువలేనిది,,
- డిడి,,ఏటిడి ఓ ప్రోత్సాహం ఎంతో ఉంది,,



**ఏటూరునాగారం క్రైం డిడి9 వార్త డిశంబర్ 21**

ఈ ఆశ్రమం ఓ ఆదర్శం, ఇక్కడి ఉపాద్యాయుల శ్రమ ఎనలేనిది ప్రాథమిక స్థాయిలోనె చదువుచెప్పడం ఎంతొబాగుందంటె విద్యార్థులను పలుకరిస్తెనె తెలుస్తుంది, ఈపాఠశాల తాడ్వాయి మండల కేంద్రానికి విసిరిపారేసినట్లు ఉంటుంది, ములుగుజిల్లాని మారుమూల గ్రామం ఈపాఠశాల ఐటిడి ఏ ఆద్వార్యంలో నడుస్తుంది,ఆశ్రమం చూస్తెపచ్చనిచెట్లు ఆహ్లాదకరమైన వాతావరణం నెలకుంటుంది ఆరోగ్యంగా పెరిగె విద్యార్థులు చక్కటివిద్యాబోదన చేస్తున్న ఉపాద్యాయులు, పాఠశాలనె తనకుటుంబం అనుకుని పనిచేస్తున్న హెడ్మాస్టర్, ఆరోగ్యంగా ఎదుగుతున్న విద్యార్థులు ఆట,పాటలు క్రీడల్లొ రాణిస్తు అందరిప్రశంసలు పొందుతున్నారు, బీరెల్లి రంగాపురం ఆశ్రమస్కూల్ కూడ ఎంతొ పేరుగాంచింది,

**గొత్తెగుడెంలొ పిల్లలు ప్రతిభ వంతులు,,!!**

బయక్కపేట సమీపంలోని అడవుల్లో వాగులవెంబడి గుడిసెలు వేసుకుని గొత్తెలు నివశిస్తున్నారు నీలాలతోగు, ముసలమ్మపెంట, వట్టెవాగు, సింగారం బోళ్లగూడెం, మహదేవన్ పురం వంటిగూడెంలొ ఉన్నగొత్తెకోయ పిల్లలు ఈస్కూల్ లొ చదువుతు తెలివితేటలు కలిగి ఉన్నారు,

గ్రామస్తాయి నుంచి మండల స్తాయి ప్రతిభ పోటిల్లొ విజేతలుగా నిలిచారు, మండల స్తాయి అధికారులు అభినందించారు, డివిజన్ స్తాయి క్రీడల్లోను విజయం సాదించారు హెడ్మాస్టర్ కృషి,ఉపాద్యాయుల శ్రమకుతగిన విధంగా విద్యార్థులు ఎదగుతుండటం హర్సించతగిన విషయం

**ఆశ్రమస్కూల్ కు అందరు సాకరించాలి,,!!**

ఈ ఆశ్రమస్కూల్ అభివృద్ధికి అందరు సాకరించాలని ఆశ్రమనిర్వహకులు కొరుతున్నారు ఐటిడిఏ డి డి ఎంతొప్రోత్సహిస్తున్నట్లు,ఎయిడ్స్ ఓ పాఠశాలను పర్యవేక్షణ చేస్తుచేదొడు,వాదోడుగా నిలుస్తున్నారని హెడ్మాస్టర్ ,ఉపాద్యాయులు తెలిపారు పాఠశాల్లొ విద్యార్థులకు కావలసినవి అందించాలని కోరుతున్నారు,

# సింగరేణి, ఎన్టీపీసీ మరియు ఇతర రంగాల కార్మికుల సమస్యల పై చర్చ

**డిడి9వార్త / రామగుండం డిసెంబర్ 22:**

డిసెంబర్ 20, 21 తేదీలలో బీహార్ రాష్ట్రం కేహల్గామ్ లో ఐ ఎఫ్ టీ యు జాతీయ అధ్యక్షురాలు డా. అపర్ణ అధ్యక్షతన జరిగిన ఐ ఎఫ్ టీ యు జాతీయ జనరల్ కౌన్సిల్ సమావేశాలకు హాజరైన ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి టీ శ్రీనివాస్ మాట్లాడుతూ.. జనరల్ కౌన్సిల్లో సింగరేణి, ఎన్ టీ పీ సీ.పర్మినెంట్, కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై కేజీబీవి , నిర్మాణరంగం, మోటార్ మరియు ఇతర కార్మిక రంగాల కార్మికుల ఎదుట సమస్యలపై చర్చించడం భవిష్యత్తు కర్తవ్యాలని రూపొందించుకోవడం కార్యకలాపాల రిపోర్టుపై సమీక్ష చేసుకోవడం




జరిగిందనీ. దేశం లో అన్ని రంగాలలో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై మరియు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని కనీస వేతన 30 వేలు ఇవ్వాలని ఈ జనరల్ కౌన్సిల్లో సింగరేణి, ఎన్ టి పి సి. ఇతర రంగాల కార్మికులు దేశవ్యాప్తంగా ఎదుర్కొంటున్న సమస్యపై పోరాటాలు నిర్వహించాలని ఆ క్రమంలో ఈ జనరల్ కౌన్సిల్ ఇచ్చిన పిలుపులో భాగంగా పోరాటాలు నిర్వహిస్తామని వారు తెలియ చేశారు. ఈ జనరల్ కౌన్సిలకు 14 రాష్ట్రాల నుండి 250 మంది ప్రతినిధులు హాజరయ్యారు. రెండు రోజులపాటు అనేక అంశాలపై కార్మికుల సమస్యలపై నాలుగు లేబర్ కోడ్ లపై,నూతన చట్టాలపై, చట్ట సవరణలపై చర్చించి రేపు బిజెపి ప్రభుత్వం మానవజాతి అననానికి, కార్పోరేట్ శక్తుల పెంపుకే కృషి చేస్తుందని దీనికి వ్యతిరేకంగా కార్మిక కర్షక మేధావుల తో ఐక్య ఉద్యమాలు చేయాలని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వంపై పోరాడాలని పిలుపునిచ్చారు .ఈ జనరల్ కౌన్సిల్ లో ఐ ఎఫ్ టీ యు,జాతీయ ఉపాధ్యక్షులు పీ ప్రసాద్, సాదినేని వెంకటేశ్వరరావు, పుల్వెందర్ సింగ్,ఎం వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు ఏ వెంకన్న ఈ నరేష్ లతోపాటు 250మంది డెలిగేషన్ పాల్గొన్నారు.

# పేదల హక్కులపై బీజేపీ దాడి..

- ఉపాధి హామీ చట్టాన్ని నీరుగార్చే బిల్లును ఉపసంహరించుకోవాలి..
- ఉపాధి హామీ పథకం పేరు మార్పుపై ఎమ్మెల్యే పాయం నిరసన..

**మణుగూరు. డిసెంబర్ 21 (డి డి 9వార్త)**

కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ పార్లమెంట్ లో జి రామ్ జి బిల్లును ప్రవేశపెట్టింది.వ్యవసాయ కార్మికులకు, పేదలకు తీవ్రంగా నష్టం చేసే ఈ బిల్లును ఉపసంహరించుకోవాలని ఏ ఐ సి సి, టి పి సి సి, డి సి సి లు ఇచ్చిన పిలుపు మేరకు ఈ రోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ నందు పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు రాస్తారోకో చేపట్టారు. గ్రామీణ పేదలకు భరోసా గా ఉన్న పథకం నుండి జాతిపిత పేరును తొలగించడం దారుణం అని అన్నారు. తక్షణమే ఈ బిల్లును ఉపసంహరించుకోవాలని అన్నారు. బీజేపీ ప్రవేశపెట్టిన జి రామ్ జి బిల్లు ద్వారా గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కాస్తా పథకం రూపంలోకి మార్పు చేశారని వారు విమర్శించారు. రాబోయే కాలంలో గ్రామీణ పేదలు పనిని హక్కుగా పొందే అవకాశం ఉండదని ఆయన అన్నారు. పని ప్రదేశాలలో యంత్రాల వాడకం పై ఉన్న నిషేధాన్ని కూడా ఈ బిల్లులో ఎత్తివేసారని, ఇది కాం



ట్రాక్టర్ లకు అనుకూలమైన నిర్ణయం అని తెలిపారు.

ఈ నిరసన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తో పాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పీరినాకి నవీన్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు దొబ్బల వెంకటప్పయ్య, ముస్లిం మైనారిటీ ఎమ్ డి. రహీం పాషా మరియు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# పెద్దపెల్లి జిల్లా నిర్మతల మండలి అధ్యక్షులుగా కొమ్మ కుమార్ యాదవ్ నియామకం

**డిడి9వార్త /పెద్దపల్లి డిసెంబర్ 22:**

తెలంగాణ షార్ట్ ఫిలిం ప్రొడ్యూసర్ వెల్ఫర్ అసోసియేషన్ పెద్దపెల్లి జిల్లా శాఖ అధ్యక్షులుగా కొమ్మ కుమార్ యాదవ్ ని గోదావరిఖనిలో జరిగిన సమావేశంలో ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ పెద్దపెల్లి జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రొడ్యూసర్ ల అందరినీ ఒక్కతాటి పైకి తీసుకువచ్చి కళాకారులలో ఐక్యతను స్ఫూర్తింపజేసి సమాజహితం కోసం పలు సందేశాత్మకమైన సినిమాలు నిర్మిస్తామని తద్వారా జిల్లాలో ఉన్న కళాకారులందరికీ సినిమాలలో అవకాశాల్ని కల్పిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు రాష్ట్ర అధ్యక్షులు తుమ్మడి అశోక్ కుమార్, ఉపాధ్యక్షులు కలర్ సత్తన్న, ప్రధాన కార్యదర్శి కానవేని శ్రీనివాస్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కనపర్తి శ్రీనివాస్,ట్రెజరర్ కాంతాల చిరంజీవి రెడ్డి,కుమారస్వామి,గోవర్ధన్,వేముల అశోక్,చెలిమిల అంజన్న, గొట్టే మహేష్, మేకల శ్రీకాంత్, సంపత్ ఊదరి, బడికెల గణేష్ తదితరులు పాల్గొన్నారు



# నాలుగు ఎకరాల పార్క్ మాయం... ప్రజాధనం పాతాళానికి?

- పల్లెప్రకృతి పేరుతో మొక్కలు నాటి, కూలీలకు డబ్బులు... చివరికి పార్క్‌ను గాలికి వదిలేసిన పాలన?

**మంథని, డిసెంబర్ 21 (డిడి 9 వార్త);**

పెద్దపల్లి జిల్లా మంథని నియోజకవర్గంలో నీ ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గత ప్రభుత్వం హయాంలో పల్లెప్రకృతి కార్యక్రమంలో భాగంగా దాదాపు నాలుగు ఎకరాల విస్తీర్ణంలో పార్క్ ఏర్పాటు చేశారు. ఈ పార్క్‌లలో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం కింద నాలుగు వేల మొక్కలు నాటించి కూలీలకు వేతనాలు చెల్లించారు. గ్రామ పంచాయతీ తరఫున ట్రాక్టర్ ద్వారా మొక్కలకు నీరు పట్టిస్తూ ప్రారంభ దశలో హడావుడి చేసిన అధికారులు, ప్రజాపాలన మారిన తర్వాత మాత్రం పార్క్‌ను పూర్తిగా గాలికి వదిలేశారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు, ప్రస్తుతం ప్రవేశ ద్వారాలు,బోర్డులు ఉన్నప్పటికీ లోపల గడ్డి, ముళ్లు పెరిగి పార్క్ గుర్తుపట్టలేని స్థితికి చేరిందని స్థానికులు చెబుతున్నారు, ప్రజాధనం, ప్రభుత్వధనం లక్షల రూపాయలు ఖర్చు చేసినా నిర్వహణ లేకపోవడంతో మొత్తం ప్రాంగణం అడవిలా మారిందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి, పార్క్ సంరక్షణ బాధ్యత ఉన్న పంచాయతీ సెక్రటరీ నిర్లక్ష్యమే ఈ దుస్థితికి కారణమని ఆరోపణలు వినిపిస్తున్నాయి,విషయం తెలిసినా మండల పంచాయతీ, జిల్లా పంచాయతీ అధికారులు నిద్రపోతున్నట్టే వ్యవహరిస్తున్నారని గ్రామ ప్రజలు మండిపడుతున్నారు, ప్రభుత్వం జీతాలు ఇస్తే సరిపోతుందన్న ధోరణితో అధికారులు ప్రజాపాలనను నీరుగార్చుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, కాగితాల పనులకే పరిమితమైన పల్లెప్రకృతి కార్యక్రమాల అసలు రూపం ఇదేనా అని ప్రశ్నిస్తూ, తక్షణమే విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఖమ్మంపల్లి గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# నేడు భద్రాచలం ఐటీడీఏ లో 'గిరిజన దర్బార్ '

**భద్రాచలం డిసెంబర్ 21 డిడి9 వార్త**



సోమవారం నాడు భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో నిర్వహించనున్న గిరిజన దర్బార్ కార్యక్రమానికి అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజనులు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని ఆయన తెలుపుతూ సంబంధిత యూనిట్ అధికారులు ఉదయం 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు.



# ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి హాజరైన మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్...

**మంథని, డిసెంబర్ 21 (డిడి 9 వార్త);**

మంథని నియోజకవర్గంలో నిరామగిరి మండలం ఆదివారం పేట గ్రామంలో మాజీ జడ్పీటీసీ మైదం భారతి వరప్రసాద్ అమ్మ లలితమ్మ ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి, అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ ఈ కార్యక్రమంలో మంథని మార్కెట్ కమిటీ చైర్మన్ కుదర వెంకన్న, మంథని మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆయిల్ ప్రసాద్ నాగేపల్లి మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య పాల్గొన్నారు.

# సీతంపేట కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పర్వతాలు సస్పెన్షన్

- **ముత్తారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ**

**మంథని, డిసెంబర్ 21 (డిడి 9 వార్త);**

ముత్తారం మండలంలోని సీతంపేట కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పర్వతాలు ను పార్టీ నుండి సస్పెన్షన్ చేసినట్లు ముత్తారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర టీపీసిసి జనరల్ సెక్రటరీ దుద్దిళ్ల శ్రీను బాబుల ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ విధానాలకు వ్యతిరేకంగా పని చేసిన సీతంపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కూరకుల పర్వతాలు, గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త అన్నం రాయమల్లు లను కాంగ్రెస్ పార్టీ నుండి, పదవీ నుండి సస్పెండ్ చేయడం జరిగిందిని, వారితో ఇప్పటి నుండి పార్టీ కి మరియు పార్టీ లో జరిగే కార్యక్రమాలకు ఎలాంటి సంబంధం లేదని తెలుపారు. ఇక నుండి

వారితో కపార్టీ కి సంబంధించిన వ్యక్తులు ఎవరైనా వారితో తిరిగితే వారిని కూడా పార్టీ నుండి సస్పెండ్ చెయ్యడం జరుగుతుందని హెచ్చరించారు.

# కొత్త సర్పంచులకు సమస్యల స్వాగత తోరణం

- **కొత్త సర్పంచులను స్వాగతిస్తున్న నిధుల లేమి**
- **స్పెషలాఫీసర్ల పాలనలో అస్తవ్యస్తం**
- **రెండేళ్లుగా వెనుకబడిన అభివృద్ధి**
- **కనీస సౌకర్యాలు లేని పంచాయతీ లు**
- **గ్రామాల్లో తాండవిస్తున్న సమస్యలు**
- **సమస్యల వలయంలో గ్రామపంచాయతీలు**
- **నూతన సర్పంచులకు సవాల్ గా మారనున్న ప్రజాపాలన**
- **15వ ఆర్థిక సంఘం నిధులు ప్రభుత్వ సహకారం పైనే సర్పంచుల ఆశలు**
- **నేడు కొలువుదీరనున్న కొత్త పంచాయతీ పాలకవర్గాలు**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

నూతనంగా ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యులకు పంచాయతీల్లో పేరుకుపోయిన సమస్యలు స్వాగతం పలుకుతున్నాయి. నేడు రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో పాలకవర్గాలు ప్రమాణ స్వీకారం చేపడుతున్న నేపథ్యంలో పాలకవర్గాలు ఆందోళన చెందుతున్నాయి. పల్లెల్లో ప్రజానీకం కొత్త పాలకవర్గాల పైన గంపెడు ఆశ పెట్టుకున్నారు. పేరుకుపోయిన సమస్యలు పరిష్కార దిశలో పాలకవర్గాలు కృషి చేస్తాయని ఆశిస్తున్నారు. ఈనెల 22న కొత్త సర్పంచులు, వార్డు మెంబర్లు ప్రమాణస్వీకారం చేయనుండడంతో తమ సమస్యలు ఇకనుండి పరిష్కార దిశలో నడుస్తాయని అనుకుంటున్నారు. ములుగు జిల్లాలో మొత్తం 171 గ్రామపంచాయతీలు ఉండగా, ప్రధానంగా అటవీ ప్రాంతంలో ఉన్న పంచాయతీలోపల సమస్యలు కొట్టుమిట్టాడుతున్నాయి ఏజెన్సీ గ్రామాల్లో కనీస సౌకర్యాలు లేక ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టినప్పటికీ ఆచరణలో మాత్రమే ఎక్కడ కనిపించడం లేదు. పల్లెల అభివృద్ధికి నిధుల కొరత ప్రధానంగా కనిపిస్తుంది. దీనికి తోడు సిబ్బంది కొరత వల్ల కూడా పంచాయతీల పాలన ముందుకు సాగడం లేదు వివిధ సమస్యలపై గ్రామపంచాయతీ కార్యాలయాలకు వచ్చి వెను తిరుగుతున్నారు. గతంలో సర్పంచి ఇలా పదవి కాలం ముగిసి రెండేళ్లు గడిచినప్పటికీ వివిధ కారణాలవల్ల ఎన్నికలు జరగలేదు. దీనితో గ్రామాలకు సర్పంచ్ ల స్థానంలో స్పెషల్ ఆఫీసర్లను నియమించారు. స్పెషలాఫీసర్ల పాలనలో అభివృద్ధి ఏమాత్రం జరగలేదని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. పేరుకే స్పెషల్ ఆఫీసర్లు కానీ పనుల భారం అంతా పంచాయతీ కార్యదర్శుల పైనే ఉండడంతో ఇబ్బందుల్లో కోరుకుపోయారు. ఒక్కొక్క పంచాయతీ కార్యదర్శి కనీసం రెండు లక్షల నుంచి ఐదు లక్షల వరకు అప్పులు చేసి గ్రామ అభివృద్ధికి ఖర్చు చేయడం జరిగింది. ఇకనుండి ఆ బాధ్యత కొత్త పాలకవర్గంపైనే ఎత్తడంతో వారు కొద్దిగా ఊపిరి పీల్చుకున్నారు. కానీ గతంలో గ్రామ అభివృద్ధి పెట్టిన నిధులు మాత్రం వచ్చేదాకా వారు ఎదురుచూడాల్సి ఉంటుంది.

**గ్రామపంచాయతీలను వేధిస్తున్న నిధుల కొరత**

జిల్లాలోని 171 గ్రామపంచాయతీలో నిధుల కొరత విలయతాండవం చేస్తుంది. జనాభా ప్రాతిపదికన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిధులను చాలినంతగా ఇవ్వడం లేదు ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం లేక పోవడం వల్ల పనులు జరగక అభివృద్ధిలో వెనుకబడిపోయాయి. కార్మికుల వేతనాలు చెల్లించలేని స్థితి కూడా కొన్ని గ్రామపంచాయతీలో ఉంది. గత ప్రభుత్వం వివిధ కార్యక్రమాలను ప్రకటించిన వాటి అమలుకు ఆశించిన మేర నిధులు ఇవ్వలేదు. సర్పంచులు తమ సొంత డబ్బులు వివిధ పనులకు వెచ్చించారు. గతంలో పనిచేసిన సర్పంచుల పాలకవర్గాల కాలపరిమితి ముగిసినప్పటికీ కూడా బకాయిలు రాక పోవడంతో ఆర్థికంగా చితికిపోయారు. అధిక ఇబ్బందులతో ఆత్మహత్యాయత్నం చేసుకున్నారు. గ్రామపంచాయతీలకు ప్రభుత్వాలు ఇచ్చే నిధులపైనే పూర్తిగా ఆధారపడకుండా ఇంటి పనులు తదితరాదయ మార్గాన్ని పెంచుకోవడం ద్వారా నిధులను సమకూర్చుకోవాల్సిన పరిస్థితి నెలకొంది.

**గ్రామాలలో సమస్యల తిష్ట**

జిల్లాలోని గ్రామపంచాయతీలో సమస్యలు విలయతాండవం చేస్తున్నాయి. కొత్త పాలకవర్గాలకు సమస్యలు స్వాగతం పలుకుతున్నాయి. నిధులు లేక చిన్నపాటి మరమతులు కూడా గ్రామాలలో చేపట్టక పోవడం గమనార్హం. మురుగు కాలువల పరిస్థితి మరి దారుణంగా ఉంది. డ్రైనేజీ నిర్వహణ, కాలువ గట్లు, సిమెంటు రోడ్లు చెడిపోతున్నాయి. గ్రామాల్లో వీధిలైట్లు పరిస్థితి మరి అద్వానంగా ఉంది. దసరా పండక్కి వీధిలైట్లు పెడితే మళ్లీ దసరా పండుగ తిరిగి వచ్చేంతవరకు వాటి దిక్కు చుసిన మానవుడే లేడు. గ్రామాల్లో డ్రైనేజీ వ్యవస్థను గాడిన పడాల్సిన అవసరం ఉంది. శిధిలమైన రోడ్లు మరమతులు చేయాల్సిన ఆవశ్యకత ఉంది. పంచాయతీల్లో సిబ్బంది కొరత కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది గ్రామాల్లో సరిపడా ఉద్యోగులు లేకపోవడం ఒక సమస్యగా మారింది పల్లెల్లో పారిశుధ్యం పడకేసింది. నల్లాలు వీధి దీపాలు పర్యవేక్షణ వాటర్ లైన్మెన్ లేరు. చెత్తను తరలించడానికి బలవంతంగా ట్రాక్టర్లు కొనిపించిన వాటికి డ్రైవర్ లేరు. బిల్ కలెక్టర్ లేక ఇంటి పనులు వసూలు కావడం లేదు. ప్రస్తుతం రెండేళ్లుగా పేరుకుపోయిన సమస్యల పరిష్కారం దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయా గ్రామాల ప్రజలు అంటున్నారు.

పేరుకే స్పెషల్ ఆఫీసర్లు

అభివృద్ధి బాధ్యత పంచాయతీ కార్యదర్శుల పైన

గతంలో పంచాయతీ సర్పంచ్ల పదవీ కాలం ముగియడంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సర్పంచ్లకు ఎన్నికలు నిర్వహించడం జరగలేదు. దీంతో రెండేళ్లుగా ఆయా గ్రామానికి స్పెషల్ ఆఫీసర్లను ప్రభుత్వం నియమించింది. పేరుకే స్పెషల్ ఆఫీసర్లు కానీ సమస్యల పరిష్కారంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు బాధ్యతగా మెలిగారు. ఒక్కొక్క పంచాయతీ కార్యదర్శి లక్షల రూపాయలు అప్పుల్లో కురుకుపోయారు. ప్రత్యేక పాలన అధికారులు ప్రజల సమస్యలు పట్టించుకోలేదని విమర్శలు ఉన్నాయి. దీనితో గ్రామాల్లో అభివృద్ధి తీవ్ర స్థాయిలో కొంటూ పడింది. ప్రస్తుత పాలకవర్గాలు పంచాయతీ కార్యదర్శుల ద్వారా, ప్రజల ద్వారా గ్రామంలో ఉన్న సమస్యలు తెలుసుకుంటూ పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**15 వ ఆర్థిక సంఘం నిధుల కోసం ఎదురుచూపులు**

పంచాయతీల్లో కొలువుదీరనున్న కొత్త పాలకవర్గాలు నిధుల కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి ఉంది. 15వ ఆర్థిక సంఘం నుండి వచ్చే నిధులు వారికి కొంతమేర ఊ రటనివ్వనున్నాయి. గత రెండేళ్లుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి గ్రామపంచాయతీలో వచ్చే నిధులు పాలకమండలు లేకపోవడంతో ఆగిపోయాయి. ప్రస్తుతం రేవంత్ రెడ్డి సర్కారు పంచాయతీ ఎన్నికలు పూర్తిచేసి పాలకులను అందుబాటులోకి తీసుకురావడం జరిగింది. దీనితో ప్రభుత్వాల నుండి వచ్చే నిధులు ఇప్పటికైనా ఆయా గ్రామ పంచాయతీ ఖాతాల్లో చేరుతాయ అనే విషయంపై ఎదురుచూడాల్సిందే.

# బ్రిడ్జి నిర్మాణానికి 203 కోట్లు నిధులు మంజూరు

- **1120 మీటర్ల పొడవు**
- **13 మీ టర్ల వెడల్పు**
- **మూడు గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం**
- **ఏఎంసీ చైర్మన్ కుడుదల వెంకన్న**
- **ఎక్స్ డైరెక్టర్ రావికంటి సతీష్ కుమార్**

**మంథని, డిసెంబర్-21, (డిడి 9 వార్త):**

మంత్రి నియోజక వర్గానికి అభివృద్ధి దిశలో తీసుకువెళ్తున్న ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చిత్రపటానికి ఆదివారం పాలాభిషేకం చేపట్టారు.

మంథని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ రావికంటి సతీష్, నాయకులు మాట్లాడుతూ.... మంథని నియోజక వర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి అగ్రగామిగా నిలుపుతారని నాయకులు పేర్కొన్నారు. మంథని మల్హార్ మధ్యగల మానేరు నది పై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి, అప్రోచ్ రోడ్డుకు రూ.203 కోట్ల నిధులు మంజూరు పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం వెంకటాపూర్,మల్లారం, అరెంద గ్రామాల ప్రజలు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చిత్ర పటానికి కు పాలాభిషేకం చేసి

కృతజ్ఞతలు తెలిపారు. మంథని మండలములోని ఆరెంద మీదుగా దామెరకుంట వరకు 1.120 మీటర్ల పొడవు 13 మీటర్ల వెడల్పుతో హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి, ఆరెంద, మల్లారం, వెంకటాపూర్ నుండి బ్రిడ్జి వరకు అటు సైడు దామేరకుంట రోడ్డు వరకు 9.530 మీటర్ల అప్రోచ్ రోడ్డుకు 203 కోట్ల నిధులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్ అండ్ బి శాఖ నుండి మంజూరు చేయడం జరిగిందనీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. పెద్దపల్లి జిల్లాలోని ప్రజలు మానేరు బ్రిడ్జి దాటి ఇతర జిల్లాలకు, నదిపై ఆరెంద మీదుగా దామెరకుంట వరకు హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి, మంత్రి శ్రీధర్ బాబు మన మారుమూల ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ముందుకు వెళ్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మూడు గ్రామాల నూతన సర్పంచులు,గ్రామాల ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ,యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# జి రాంజీ పథకాన్ని వ్యతిరేకించండి

- **పాత జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలి.**
- **సిపిఐ ములుగు జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి అంజాద్ పాషా డిమాండ్.**



**డీ డీ 9 వార్త, ములుగు జిల్లా :**

ములుగు మండలంలోని కాసిం దేవిపేట గ్రామంలోని భారత కమ్యూనిస్టు పార్టీ గ్రామ కమిటీ నాయకులు వాంకుడోత్ వెంకట్రావు అధ్యక్షతన సమావేశం జరిగింది. కొత్త ఉపాధి పథకం అయినా రాంజీ పథకాన్ని వ్యతిరేకించాలని నిరసన కార్యక్రమం స్థానిక ధాన్యం కొనుగోలు కేంద్రంలో జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారత కమ్యూనిస్టు పార్టీ ములుగు జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి అంజాద్ పాషా హాజరై మాట్లాడుతూ...కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉపాధి కూలీలకు ఉపాధి హామీ పథకాన్ని దూరం చేయడం కొరకు ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చడం కొరకు ఉపాధి ఉపాధి హామీ కూలీల కడుపు మార్చడం కోసం నూతన ఉపాధి హామీ పథకం అయినా జి రాంజీ పథకాన్ని తేవడం జరిగిందన్నారు. భారత పార్లమెంట్లో ఎలాంటి చర్చ లేకుండా కొత్త చట్టాన్ని తీసుకువచ్చి. కేంద్ర ప్రభుత్వం 60 శాతం నిధులు ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం 40% నిధులు ఉపాధి హామీ కోసం ఖర్చు పెట్టాలని షరతు విధించడం రాష్ట్రాల హక్కులను కాలరాయడమే అన్నారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ పేరుతోనే రాష్ట్రాల హక్కులను కాలరాస్తున్నారు. ఇప్పుడు ఉపాధి కూలీల హక్కులను గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హామీ చట్టాన్ని తీసుకువస్తే ఇప్పుడున్న నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం హక్కులను కాలరాస్తున్నారు. గత చట్టంలో ఉపాధి హామీ కూలీలకు 15 రోజుల్లో పని కల్పించకపోతే నిరుద్యోగ భృతి ఇవ్వాలని చట్టం చెపితే ఇప్పుడున్న కొత్త చట్టం ఆ విధానం లేకుండా చట్టాన్ని మార్చడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు కార్పొరేట్ యజమానులకు అనేక రాయితులు ఇస్తూ పేద ప్రజలకు పేద కూలీలకు మాత్రం అన్యాయం చేస్తున్నారన్నారు. వ్యవసాయ కార్మిక వర్గం పోరాటాల ఫలితంగా గత యూపీఏ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని తీసుకువస్తే బిజెపి ప్రభుత్వం కొత్త చట్టం తీసుకువచ్చి కూలీలకు అన్యాయం చేస్తుందన్నారు. కావున వ్యవసాయ కార్మిక వర్గం రైతులు అసంఘటిత కార్మిక వర్గం వ్యతిరేకించాలని. నూతన కొత్త రాంజీ పథకం రద్దయ్య వరకు మరో రైతాంగ పోరాటం తరహా సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో. కమ్యూనిస్టు పార్టీ నాయకులు. ప్రజాసంఘాల నాయకులు ఈ నిరసన ఈ సమావేశంలో పాల్గొన్నవారు. కే మండేయ గుండాల నరసయ్య వాంకుడోత్ వెంకట్రాం ఎండి ఉస్మాన్ బి సమ్మయ్య రూప్సింగ్ చంద్రమౌళి మొగిలి. సంపత్ కాసింధర్ పేట గ్రామ రజక సంఘం అధ్యక్షులు ఎన్నేళ్ల తిరుపతి సుమలత జంజర్ల శ్రీను పాల్గొన్నారు.

# స్టేట్ లెవల్ ఫుట్‌బాల్ టోర్నమెంట్ ప్రారంభించిన జిల్లా కలెక్టర్

- **పట్టుదలే విజయం సాధించే ఆయుధం**

**భద్రాచలం, డిసెంబర్ 21 (డిడి9 వార్త)**

క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఓటమితో నిరుత్సాహపడకుండా పట్టుదలతో నిరంతరం ప్రయత్నం చేస్తే విజయం తప్పకుండా వరిస్తుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ క్రీడాకారులకు హితవు పలికారు. ఆదివారం భద్రాచలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో భద్రాచలం ఫుట్ బాల్ క్లబ్ ఆధ్వర్యంలో మూడోసారి నిర్వహిస్తున్న 7ఏసైడ్ స్టేట్ లెవల్ ఫుట్ బాల్ టోర్నమెంట్‌ను కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, జట్టు భావనను పెంపొందిస్తాయని అన్నారు. యువత క్రీడల్లో చురుగ్గా పాల్గొంటూ ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవరుచుకోవాలని సూచించారు. ఆటలోకి దిగే ప్రతి క్రీడాకారుడు గెలుస్తామనే ధీమాతో జట్టు సభ్యులకు సలహాలు సూచనలు ఇచ్చుకుంటూ సమన్వయంతో ఆడితే తప్పకుండా విజయం సాధించగలరని పేర్కొన్నారు. గెలిచిన జట్టు ఓడిన జట్టును అభినందిస్తూ క్రీడా స్ఫూర్తిని చాటాలని అన్నారు. ఫుట్ బాల్‌కే కాకుండా అన్ని క్రీడల పట్ల మక్కువ పెంచుకొని ప్రతిరోజూ క్రమం తప్పకుండా సాధన చేయాలని యువతకు సూచించారు. భద్రాచలం ఫుట్ బాల్ క్లబ్ ఆధ్వర్యంలో క్రీడల అభివృద్ధికి తాను పూర్తిస్థాయిలో సహకరిస్తానని, జూనియర్ కళాశాల మైదానంలో క్రీడలకు సంబంధించిన ప్రత్యేక స్టేజి నిర్మాణానికి పంచాయతీ రాజ్ శాఖ ద్వారా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈనెల 26న జరిగే జిల్లా స్థాయి క్రీడలకు పూర్తి సహకారం అందిస్తానని తెలిపారు. అనంతరం అండర్ 14 అశ్వాపురం ఫుట్ బాల్ మ్యాచ్‌ను కలెక్టర్ ప్రారంభించి, విజేతలైన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. క్రీడాకారులకు ఫుట్ బాల్ పరికరాలు, క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. చందు, సలీం, మన్మధ, రాజు, జివి రామిరెడ్డి, జివిఎస్ శంకర్ రావు పాల్గొన్నారు.



# భద్రాచలం డివిజన్ ప్రైవేట్ పాఠశాలల నూతన కమిటీ ఎన్నిక


- **అధ్యక్షులుగా అనుమాండ్ల శ్రీధర్ రెడ్డి**
- **ప్రధాన కార్యదర్శిగా ఎస్వి కిషోర్**
- **ట్రెజరర్ గా సానికొమ్ము చైతన్య**

**భద్రాచలం డిసెంబర్ 21 (డిడి9 వార్త )**

భద్రాచలం డివిజన్ ప్రైవేట్ పాఠశాలల నూతన కమిటీ ఆదివారం భద్రాచలంలోని స్థానిక రెడ్డి భవనం నందు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులు బండి లక్ష్మణ్ అధ్యక్షతన ఎన్నికల నిర్వహణ కమిటీ అబ్రహం, మునికేశవ్ లు సంయుక్తంగా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో అందరూ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు అనుమాండ్ల శ్రీధర్ రెడ్డి (జ్యోతి కాన్వెంట్ హై స్కూల్ భద్రాచలం) ,ఎస్ వి కిషోర్ (దివ్య హైస్కూల్ భద్రాచలం),ట్రెజరర్ గా

సాని కొమ్ము చైతన్య (ప్రగతి విద్యానికేతన్ సారపాక) లును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా మాగంటి ప్రసాద్ బాబు ( ఎల్ ఎఫ్ స్కూల్ భద్రాచలం), ముఖ్య సలహాదారుగా పలివెల రవికుమార్ ( శ్రీ కోమల హైస్కూల్ భద్రాచలం) ఉపాధ్యక్షులుగా బి నాగేశ్వరరావు (బ్రిలియంట్ హై స్కూల్ సారపాక), ఎం శశిధర్ రెడ్డి (ఎమ్మెస్సార్ పబ్లిక్ స్కూల్ సారపాక), ఆర్ గౌరీ శంకర్ ( శాంతినికేతన్ చర్ల), జాయింట్ సెక్రటరీగా ఆశిక్ లైక్ పాషా(న్యూ సెంచరీ హై స్కూల్ బూర్గంపాడు), జయ మనికంఠ(గౌతమ్ మోడల్ స్కూల్ భద్రాచలం) కార్యవర్గ సభ్యులుగా పి సురేష్ (సమత స్కూల్ భద్రాచలం), లిఖిత (సరస్వతీ విద్యాలయం తేగడ) లుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్స్ గౌడపర్తి రాంబాబు, కోటిరెడ్డి, శ్రీనివాస్,గిరి ప్రసాద్ పాల్గొన్నారు.






# నేడు సర్పంచుల ప్రమాణ స్వీకారం

**మంథని డిసెంబర్ 21 (డిడి 9 వార్త);**

మంథని నియోజకవర్గ పరిధిలోని మంథని, ముత్తారం, రామగిరి, కమాన్పూర్ మండలాల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచుల ప్రమాణ స్వీకార కార్యక్రమం nedu నిర్వహించనున్నారు.

ఆయా మండల కేంద్రాల్లో అధికారుల ఆధ్వర్యంలో జరగనున్న ఈ కార్యక్రమాలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ప్రజల మద్దతుతో ఎన్నికైన సర్పంచులు గ్రామాభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, పారదర్శక పాలన లక్ష్యంగా పనిచేస్తామని ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

ఈ కార్యక్రమాలకు ఉపసర్పంచులు, గ్రామపంచాయతీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, అధికారులు హాజరు కానున్నారు. పలు గ్రామాల్లో పూజా కార్యక్రమాలతో పాటు సాంప్రదాయ బద్ధంగా కార్యక్రమం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు.

నూతన సర్పంచుల ప్రమాణ స్వీకారంతో గ్రామ పరిపాలనకు కొత్త ఉత్సాహం రానుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సింగరేణి యాజమాన్యం నిర్వహించకపోవడం అత్యంత సోషనీయం.....

- **ఫుట్బాల్ ఆటకు పది కోట్లు కార్మికుల సంతోషానికి డబ్బులు లేవు ఇది సింగరేణి కంపెనీ నిర్వాకం.....**
- **బిజెపి నేత మొలుమూరి శ్రీనివాస్**

**మంథని, డిసెంబర్ 21(డిడి 9 వార్త);**

రామగిరి మండలం సెంటినరీ కాలనీ లో ఆదివారం బీజేపీ నేత మొలుమూరి శ్రీనివాస్ సింగరేణి సంస్థ పై మాట్లాడుతూ... డిసెంబర్ 23 సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించకపోవడం కార్మికులకు జరిగిన అవమానం డిసెంబర్ 23 సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని ఈసారి నిర్వహించకపోవడం అత్యంత బాధాకరమైన ఇట్టి విషయంపై స్థానిక బిజెపి నాయకుడు జిల్లా ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు ములుమూరి శ్రీనివాస్ మాట్లాడుతూ ..... 127 సంవత్సరాల ఘన చరిత్ర కలిగిన సింగరేణి సంస్థలో ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ రాలేదు. ఆవిర్భావ దినోత్సవాన్ని కార్మిక కుటుంబాలు ఆనంద ఉత్సవాలతో సింగరేణిలో సేవా మహిళలు అనేక కార్యక్రమాలు నిర్వహించేవారు. కానీ ఇప్పుడు ఆ ఆనందం లేకుండా చేశారు. బాధలో కార్మిక కుటుంబాలు కార్మికుల రక్తంచెమటతో నిలబడిన సంస్థ ఆవిర్భావ దినోత్సవాన్ని విస్మరించడం అంటే కార్మికుల త్యాగాన్ని, వారి ఆత్మగౌరవాన్ని తృణీకరించినట్టే. సింగరేణి సంస్థ నిధులను ఇష్టారాజ్యంగా ఖర్చు చేస్తూ, కార్మికులకు గౌరవ సూచకమైన ఆవిర్భావ దినోత్సవాన్ని మాత్రం చేయకపోవడం మరింత దురదృష్టకరం. ఇది యాజమాన్య నిర్లక్ష్యానికి, ప్రభుత్వ ఉదాసీనతకు నిదర్శనం. కార్మికుల కోసం కేటాయించాల్సిన నిధులు ఎక్కడ ఖర్చవుతున్నాయో స్పష్టత ఇవ్వాలి. వెంటనే సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని గౌరవప్రదంగా నిర్వహించి, కార్మికుల మనోభావాలను గౌరవించాలని డిమాండ్ చేస్తున్నాం. జిల్లా ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు ములుమూరి శ్రీనివాస్ తో పాటు బిజెపి సీనియర్ నాయకుడు మెరుగు శ్రీకాంత్ కన్యకా పరమేశ్వరి దేవాలయం వ్యవస్థాపకుడు దొంతుల సురేష్ పాల్గొన్నారు.





## కాంగ్రెస్ పార్టీ లో చేరిన మంగపేట గ్రామ సర్పంచ్ శ్రీనివాస్

**మంథని, డిసెంబర్ 21 (డిడి 9 వార్త);**

పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధిని, పెద్దపల్లి శాసనసభ్యులు విజయరమణ రావు చేస్తున్న ప్రజా సేవకు ఆకర్షితులై కాల్వశ్రీరాంపూర్ మండలం మంగపేట గ్రామ నూతనంగా ఎన్నికైన స్వతంత్ర అభ్యర్థి సర్పంచ్ ఆకుల శ్రీనివాస్ , ఉపసర్పంచ్ గోపాల్ , వార్డు సభ్యులు శ్రీనివాస్, రాజులతో పాటు వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి శివపల్లి గ్రామంలోని తన నివాసంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.

అనంతరం పెద్దపల్లి జిల్లా జాగృతి జిల్లా నాయకులు మరియు నియోజకవర్గ బి.ఆర్.ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ గూడెపు కిరణ్, బి.ఆర్.ఎస్ ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి ఎమ్మెల్యే విజయరమణ రావు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది..

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఆశలన్నీ అక్క పైనే...

- సర్పంచి మేడం మా సమస్యలివిగో
- గుడిలేని లక్ష్మీదేవిపేట లో రామాలయం నిర్మించాలి బ్రతుకమ్మకుంట అభివృద్ధి జరపాలి
- డ్రైనేజీ వ్యవస్థను పటిష్టం చేయాలి
- పైపులైను నిర్మాణం పట్టిష్టం కావాలి
- ప్రతి ఇంటికి రక్షిత నీరు అందించాలి
- మరిన్ని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయించాలి
- పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న వారికి న్యాయం చేయాలి
- అసంపూర్తి రోడ్ల పనులు పూర్తి చేయాలి
- పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలి
- పోచమ్మ గుడికి సిసి రోడ్డు నిర్మించాలి
- అంగడికి ప్రత్యేక స్థలం ఏర్పాటు చేయాలి

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవి పేట గ్రామంలో కొత్త సర్పంచి, వార్డు మెంబర్లకు గ్రామంలో నెలకొన్న సమస్యలు స్వాగతం పలుకుతున్నాయి. పంచాయతీ ఎన్నికల ముందు మంత్రి సీతక్క గ్రామానికి వచ్చి ఇచ్చిన హామీలపై ప్రజలు గంపడాశతో ఉన్నారు. ఇచ్చిన హామీలపై గ్రామ ప్రజలు నూటికి నూరు శాతం విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. కొత్త సర్పంచి, పాలకవర్గం సహకారంతో గ్రామం సమగ్ర అభివృద్ధి చెందుతుందని ప్రజలు విశ్వసిస్తున్నారు. మంత్రి సీతక్కకు అత్యంత సన్నిహితునిగా ఉన్న ప్రస్తుత సర్పంచి భర్త బొమ్మ కంటి రమేష్ ప్రత్యేక శ్రద్ధ పెట్టి ములుగు జిల్లాలోనే ఏ గ్రామంలో జరగని రీతిలో అభివృద్ధి చేపట్టి పలువురికి ఆదర్శంగా నిలవాలని ప్రజలు కోరుకుంటున్నారు. సీతక్క పై మీపై ఉన్న కొండంత ఆశతో ప్రజలు మీకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించారని మరువకుండా నిష్పక్షపాతంగా ప్రజా పాలన కొనసాగించి అందరి మన్ననలు పొంది గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకుపోవాల్సిన అవసరం ఉంది. రాజకీయంగా మీరు వేసిన తొలి అడుగులు మీ భవిష్యత్తు రాజకీయ జీవితంలో ఒక మైలు రాయిగా నిల్వ నుంది. గత రెండేళ్లుగా సర్పంచ్ లేకపోవడంతో స్పెషల్ ఆఫీసర్ పర్యవేక్షణలో పాలన కొనసాగగా లక్ష్మీదేవి పేట అభివృద్ధి అంతంత మాత్రమే జరిగింది. ప్రస్తుతం గ్రామంలో సమస్యలు విలయ తాండవం చేస్తున్నాయి. ఎంతో చరిత్ర కలిగిన లక్ష్మీదేవి పేట గ్రామంలో కనీసం ఒక దేవాలయం లేకపోవడం దురదృష్టకరం. ఎన్నికల ముందు గ్రామంలో రామాలయం నిర్మిస్తామని మీరిచ్చిన హామీ ప్రజల్లో ఎంతో ధైర్యాన్ని నింపింది. లక్ష్మీదేవి పేట గ్రామానికి ఒక ట్యాంక్ బండ్ గా ఉన్న బతకమ్మ కుంటను అభివృద్ధి చేయాల్సి ఉంది. గ్రామంలో అసంపూర్తిగా ఉన్న రోడ్ల నిర్మాణము పూర్తి చేయాల్సి ఉంది. కనీస రోడ్డు సౌకర్యం లేని పోచమ్మ గుడికి సిసి రోడ్డు నిర్మాణం చేయాలి. మహిళా సంఘాలు సమావేశం ఏర్పాటు చేసుకోవడానికి కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపట్టాలి. స్థానికంగా ఉన్న పాఠశాలలో కనీసం మరుగుదొడ్లు లేక విద్యార్థులు తీవ్ర అసౌకర్యానికి గురవుతుండడంతో మరుగుదొడ్ల నిర్మాణం చేయాలని కోరుతున్నారు. త్రాగునీటినీ అందించే పైపులైను మరమ్మతు చేపట్టి ఇంటింటికి రక్షిత నీటిని అందించాలి. రేషన్ కార్డులు పింఛన్లు రాని నిరుపేదలకు ఆసరాగా నిలవాలి. ఇల్లు లేని నిరుపేదలకు మరిన్ని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయించి ఆదుకోవాలి. గ్రామంలోని సమస్యలన్నీ పరిష్కరించాలంటే సర్పంచిగా మీరు ఎంతో నిబద్ధతగా పనిచేసే మంత్రి సీతక్క ఆశీర్వాదంతో గ్రామాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తారని ఆశిస్తూ

మీ అభిమానులు,

లక్ష్మీదేవిపేట గ్రామస్తులు కోరుతున్నారు.



## మేడారం జాతర పోస్టర్ ఆవిష్కరించిన సీఎం

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

జూబ్లీహిల్స్ నివాసంలో మేడారం మహా జాతర2026 పోస్టర్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం ఆవిష్కరించారు. జనవరి 28 నుంచి 31 వరకు మేడారం మహా జాతర జరగనుంది. ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా... ఉల్లాసంగా సండేస్ ఆన్ బైస్కిల్

**భూపాలపల్లి డిసెంబర్ 21 ( డిడి 9 వార్త )**

ఫిట్ ఇండియా మిషన్ పిలుపు మేరకు "సండేస్ ఆన్ బైస్కిల్" కార్యక్రమాల ద్వారా యువతను క్రీడల వైపు ఆకర్షించి, ఆరోగ్యంపై చైతన్యం పెంపొందించడమే లక్ష్యమని జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి చిర్రా రఘు తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక బి.ఆర్. అంబేడ్కర్ క్రీడా మైదానం నుండి అంబేడ్కర్ విగ్రహం వరకు బైస్కిల్ ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీలో యువత, క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొని ఆరోగ్యకర జీవనశైలి ప్రాధాన్యతపై ప్రజలకు సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా చిర్రా రఘు మాట్లాడుతూ, రోజువారీ జీవితంలో సైక్లింగ్‌ను అలవాటుగా మార్చుకోవడం ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని, ప్రతి ఒక్కరూ ఫిట్ ఇండియా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

జిల్లాలో ఇలాంటి కార్యక్రమాలను



నిరంతరం నిర్వహిస్తూ యువతను క్రీడల పట్ల ప్రోత్సహిస్తామని ఆయన తెలిపారు .ఈ కార్యక్రమంలో ఖేలో ఇండియా కోచ్ శ్రీనివాస్, కార్యాలయ సిబ్బంది శివసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో జీవాలకు నట్టల నివారణ కార్యక్రమం

- జిల్లా పశు వైద్య మరియు పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కిరణ్ కుమార్.

**డిడి 9 వార్త మహబూబాబాద్ జిల్లా బ్యూరో డిసెంబర్ 21:**

జీవాలలో అధిక మాంసం ఉత్పత్తి లక్ష్యంగా 22 నుండి 31 వరకు అన్ని మండలాల్లో గొర్రెలకు, మేకలకి నట్టల నివారణ మందు కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లుగా జిల్లా పశువైద్యాధికారి తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతు నట్టల నివారణ మందును త్రాగిపించినట్లయితే జీవాలలో వ్యాధి నిరోధక శక్తి పెరిగి, జీవాలు ఆరోగ్యంగాను ,సకాలంలో అధిక బరువు తూగుతాయని తెలిపారు. జీవాలు మట్టినినాకడంద్వారా,కలుషితమై ఆహారం మరియు నీటి ద్వారా చాలా రకాల పరాన్నజీవులు జీవాలను ఆశ్రయిస్తాయని. ఈ పరాన్న జీవులు జీవాల ఆరోగ్యాన్ని పాడుచేసి తన సంతానాన్ని శరీరంలో అధికంగా ఉత్పత్తి చేసుకుంటాయని,ఇవి పేగు గోడల నుండి రక్తాన్ని పీల్చుకొని జీవాలకు నీరసాన్ని కలిగిస్తాయని,జిగురు వాసనతో కూడిన విరోచనాలు, పొట్ట లావు అవడం, పెరుగుదల లేకపోవడం,గొంతు దగ్గర వాపు రావడం,రక్తహీనత తదితర లక్షణాలతో బాధపడుతూ అనారోగ్యానికి లోనవుతు ఉంటాయనిఅన్నారు.

# నైతిక విలువలు పాటించాలి

- -రాజీమార్గంలో పయనించి కేసులు పరిష్కారం చేసుకోవాలి
- -జిల్లా ప్రధాన న్యాయమూర్తి రమేష్ బాబు

**భూపాలపల్లి డిసెంబర్ 21 ( డిడి 9 వార్త )**

నైతిక విలువలు పాటించి రాజీమార్గంలో సాగాలని వివాదాలకు తావులేని జీవితాలను గడపాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సిహెచ్ రమేష్ బాబుతెలిపారు.

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కోర్టు ప్రాంగణాల్లో ఆదివారం జాతీయ లోక్ అదాలత్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన




కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు సోదరా భావంతో కలిసి మెలిసి జీవించినప్పుడు వివాదాలు తలెత్తవని, ప్రశాంతమైన జీవితాన్ని గడపవచ్చని అన్నారు. పంతాలకు పోయి కేసుల్లో ఇరికి పోలీస్ స్టేషన్లు, కోర్టుల చుట్టూ తిరిగితే నష్టమే తప్ప లాభం ఉండదని, మనశ్శాంతిని డబ్బుని సమయాన్ని కోల్పోవలసి వస్తుందని అన్నారు. న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జరిగే లోక్ అదాలత్ లో కేసుల్లోని ఇరువర్గాల వారి అంగీకారంతో కేసులను కొట్టివేయడం జరుగుతుందని అవకాశాన్ని వినియోగించు కోవాలని జడ్జి పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి ,న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఏ.నాగరాజ్ , ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్ఆర్ దిలీప్ కుమార్ నాయక్ , అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి. అఖిల, గవర్నమెంట్ ప్లీడర్ బోట్ల సుధాకర్ , డి.ఎస్.పి సంపత్ రావు , అడ్వకేట్స్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు బల్ల మహేందర్, ప్రధాన కార్యదర్శి వి. శ్రవణ్ రావు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఏ శ్రీనివాస్, సీఐ నరేష్, ఎస్ఐ లు సాంబమూర్తి, సుధాకర్, న్యాయవాదులు, కక్షిదారులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాలూ–పట్టణాల్లో నిత్యజీవితానికి ప్రాణమైన సీత కమ్మరి సిక్కులు

- ఇనుప కడ్డీ లే.... వారి ఆస్తులు.....
- రోడ్డు పక్కన.... డేరా లే...వారి అద్దెల మెడలు....



**మంథని, డిసెంబర్ 21 (డిడి 9 వార్త);**
గ్రామాల్లోనూ పట్టణాల్లోనూ "సీత కమ్మరి" అనే పేరుతో ప్రసిద్ధి చెందిన సిక్కు వర్గానికి చెందిన ఇనుము పనివారు నేటికీ సంప్రదాయ వృత్తిని కొనసాగిస్తూ జీవనం సాగిస్తున్నారు. ఆధునిక యంత్రాల యుగంలోనూ చేతి పనితనం ద్వారా తయారయ్యే పనిముట్లకు ఉన్న డిమాండ్ వీరి వృత్తికి గుర్తింపునిస్తోంది.

**ఇనుముతో జీవనం....**

**సీత కమ్మరి సిక్కులు ప్రధానంగా**
**కొడవళ్లు**
**గొడ్డళ్లు**
**పలుగు ఇనుములు**
**ఉలికిపాయలు**
**తాళాలు**
**గేట్లు, గ్రిల్లులు**
**వ్యవసాయ పనిముట్లు**

తయారు చేస్తుంటారు. గ్రామీణ రైతులకు అవసరమైన పనిముట్లు వీరి చేతుల నుంచే పుట్టుకొస్తాయి.

**భట్టీలో పుట్టే నైపుణ్యం**

ఇనుమును భట్టీలో ఎర్రగా వేడి చేసి, సుత్తితో మలచి, పదును పెట్టే ప్రక్రియ వీరి నిత్యజీవితంలో భాగం. తరం నుంచి తరానికి వస్తున్న నైపుణ్యమే వీరి బలంగా నిలుస్తోంది. చిన్నపిల్లల నుంచే తండ్రుల దగ్గర వృత్తి నేర్చుకుంటూ ఎదగడం ఈ వర్గంలో సాధారణం.

**సాధారణ జీవనశైలి....**

సీత కమ్మరి సిక్కుల జీవనశైలి ఎంతో సాదాసీదాగా ఉంటుంది. చిన్న షెడ్లు లేదా ఇంటి ముందే భట్టి ఏర్పాటు చేసుకొని పని చేస్తారు. ఉదయం నుంచి సాయంత్రం వరకూ శ్రమిస్తూ, వచ్చిన ఆదాయంతో కుటుంబాన్ని పోషిస్తుంటారు. పెద్దగా లాభాలు లేకపోయినా వృత్తిపై ఉన్న గౌరవంతోనే కొనసాగిస్తున్నారు.

**ఆధునికత సవాళ్లు.....**

ఫ్యాక్టరీల్లో తయారయ్యే చౌక పనిముట్లు మార్కెట్‌లోకి రావడంతో సంప్రదాయ సీత కమ్మరి వృత్తికి ఆదరణ తగ్గుతోంది. యువత ఈ వృత్తిని వదిలి ఇతర పనుల వైపు మొగ్గు చూపుతోంది. ఫలితంగా ఈ వృత్తి అంతరించిపోతుందేమో అన్న ఆందోళన వ్యక్తమవుతోంది.

**ప్రభుత్వ సహకారం అవసరం...**

సీత కమ్మరి సిక్కుల వృత్తి పరిరక్షణకు వృత్తి రుణాలు ఆధునిక పరికరాల సరఫరా మార్కెటింగ్ సహాయం శిక్షణ కేంద్రాలు అవసరమని పలువురు సూచిస్తున్నారు. సంప్రదాయ వృత్తులకు ప్రోత్సాహం లభిస్తేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని అభిప్రాయపడుతున్నారు.

**సంప్రదాయం–శ్రమల మేళవింపే సీత కమ్మరి జీవితం**

శ్రమను ఆభరణంగా మలుచుకున్న సీత కమ్మరి సిక్కుల జీవితం గ్రామీణ భారతదేశానికి ప్రతిబింబంగా నిలుస్తోంది. మారుతున్న కాలానికి తగిన మద్దతు లభిస్తే ఈ వృత్తి మరింత వెలుగొందుతుందని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుంది

- ఏఐకేఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి గౌని ఐలయ్య.




**డి డి 9 వార్త మహబూబాబాద్ జిల్లా బ్యూరో డిసెంబర్ 21:**
ఉపాధిహామీ చట్టాన్ని నీరుగార్చే బిల్లును బిజెపి ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని అఖిల భారత రైతుకూలీ సంఘం ఏఐకేఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి గౌని ఐలయ్య డిమాండ్ చేశారు.బయ్యారం మండల కేంద్రంలో అఖిల భారత రైతుకూలీ సంఘం ఆధ్వర్యంలో వీబీజీ రాంజీ బిల్లు పత్రాలను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి గౌని ఐలయ్య మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ పార్లమెంట్ లో బీవీజీ రామ్ జీ బిల్లు పెట్టిన ఆమోదింపజేసిందన్నారు. వ్యవసాయ కార్మికులకు,పేదలకు తీవ్రంగా నష్టం చేసే ఈ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.దేశవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ,బలహీనవర్గాలకు చెందిన 30కోట్లమందికి పైగా పేదలకు ఉపాధి కల్పిస్తున్న మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూన్నారని ఆరోపించారు. పనిదినాలను పెంచామనే పేరుతో కూలీల సంఖ్యను భారీగా తగ్గిస్తున్నారని అన్నారు.ఎప్పుడు ఉన్న చట్టంలో 90శాతం నిధులను కేంద్ర ప్రభుత్వం ఇవ్వాల్సి వుండగా,దాన్ని 60శాతానికి కోత పెడుతూ 40శాతం నిధులను ఆయా రాష్ట్ర ప్రభుత్వాలే భరించాలని బిల్లులో పేర్కొన్నారన్నారు.దీంతో నిధుల కొరత వున్న రాష్ట్రప్రభుత్వాలు ఈ పథకాన్ని ఎత్తివేసే ప్రమాదం ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ పనులు వున్న సమయంలో ఈ బిల్లులో 60 రోజుల పనిని నిషేధిస్తున్నారని అన్నారు.వ్యవసాయ సీజన్ లో ఉపాధి హామీ పనులు పూర్తిగా నిలిపివేయాలని చెప్పడం వల్ల కూలీలకు పని దొరకని స్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. మహాత్మా గాంధీ పేరు తొలగించి చట్టం పేరు మార్చి వికసిత్ భరత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్ గ్రామీణ్ (విబి జి రాం జీ )పేరు పెట్టడం సమంజసం కాదన్నారు.గతంలో వున్న ఉపాధి హామీ చట్టం ప్రకారం 100 రోజులు తగ్గకుండా పని కల్పించాలని కోరారు.పనిదినాలు 200 రోజులకు పెంచాలన్నారు. కూలీని 307 నుండి రు.600 వరకు పెంచాలని డిమాండ్ చేశారు.గత ఉపాధి చట్టాన్ని అమలు చేయాలని, తక్షణమే ఈ బిల్లును తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు,రాష్ట్ర నాయకులు మోకాళ్ళ మురళీకృష్ణ, రామచంద్రపు మురళి,పూనెం లింగయ్య,తోకల వెంకన్న,మేకపోతుల నాగేశ్వరరావు,బానోత్ నర్సింహా,పూనెం బిక్షం,పీవోడబ్ల్యూ నాయకులు ఊకె పద్మ,బొల్లం సోమక్క, ప్రజా సంఘాల నాయకులు తుడుం వీరభద్రం,నేతకాని రాకేష్,బోనగిరి మధు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ప్రాణ భద్రతే లక్ష్యం

**భూపాలపల్లి డిసెంబర్ 21 ( డిడి 9 వార్త )**
వరదలు, పరిశ్రమల్లో సంభవించే ప్రమాదాల వంటి అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మాక్ డ్రిల్ నిర్వహణలో జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో పాల్గొంటున్న నేపథ్యంలో 22వ తేదీ సోమవారం నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ప్రజల ప్రాణ భద్రతే ప్రధాన లక్ష్యంగా విపత్తు నిర్వహణపై అవగాహన, సమన్వయం పెంపొందించేందుకు ఈ మాక్ డ్రిల్ నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది ఈ కార్యక్రమంలో భాగస్వాములవ్వడం వల్ల ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.



## ఇంటర్ స్టేట్స్ కరాటే పోటీల్లో దరియాపూర్ ఆదర్శ పాఠశాల విద్యార్థుల సత్తా

- 13 బంగారు, 10 వెండి, 1 కాంస్య పతకాలు కైవసం

**మంథని, డిసెంబర్ 21 (డిడి 9 వార్త);**
హనుమకొండ ఐటిడిఏలో ఆదివారం నిర్వహించిన ఇంటర్ స్టేట్స్ టోర్నమెంట్ కరాటే పోటీల్లో పెద్దపల్లి జిల్లా, ముత్తారం మండలం, దరియాపూర్‌కు చెందిన తెలంగాణ ఆదర్శ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చి ఘన విజయాలు సాధించారు.

ఈ పోటీల్లో విద్యార్థులు కరాటే విభాగంలో 13 బంగారు, 10 వెండి, 1 కాంస్య పతకాలు కరాటే విభాగంలో 2 బంగారు పతకాలు సాధించి జిల్లా ఖ్యాతిని రాష్ట్ర స్థాయిలో చాటారు. సర్వ శిక్ష అభియాన్ కార్యక్రమంలో భాగంగా అమలవుతున్న "రాణి రుద్రమ దేవి సెల్ఫ్ డిఫెన్స్" పథకం కింద విద్యార్థులకు కరాటే శిక్షణ అందించారు. ఈ శిక్షణకు దిశానిర్దేశం చేసిన ప్రిన్సిపాల్ డాక్టర్ సంతోష్ కేసరి, ట్రైనర్‌గా వ్యవహరించిన జడిగాల శివాని విద్యార్థులను నిరంతరం ప్రోత్సహించి ఈ స్థాయి విజయాలకు కారణమయ్యారు. పోటీలకు సంరక్షకులుగా గోలి రత్న, నర్సింహులు మాస్టారు విద్యార్థులతో కలిసి హాజరై ఉత్సాహం నింపారు. ఈ సందర్భంగా ఎంఈవో హరి ప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ సంతోష్ కేసరి, ఉపాధ్యాయ బృందం విద్యార్థుల ఘన విజయాన్ని అభినందించారు.కరాటే మాస్టారు కావేటి సమ్మయ్య మాట్లాడుతూ, ఈ విజయాలు పాఠశాలకు మరింత గౌరవాన్ని తీసుకువస్తాయని, భవిష్యత్తులో జాతీయ స్థాయిలో కూడా విద్యార్థులు సత్తా చాటాలని ఆకాంక్షించారు.

## ఓటమి తాత్కాలికమే

**మహాదేవపూర్ డిసెంబర్ 21 ( డిడి 9 వార్త )**
ఓటమి తాత్కాలికమే అని ప్రజలతో ఉండే అనుబంధమే శాశ్వతం అని బిఆరెస్ మహిళా విభాగం మంథని నియోజకవర్గ ఇంచార్జి కేదారి గీత అన్నారు. పంచాయతీ ఎన్నికల అనంతరం ఏర్పడిన పరిస్థితులపై సమగ్రంగా చర్చించేందుకు బిఆరెస్ నాయకులు కేదారి గీత, శ్రీపతి బాపు ఆధ్వర్యంలో ఆదివారం నాడు సమీక్షా సమావేశం నిర్వహించారు. . ఈ సమావేశంలో ఎన్నికల ప్రచారం, ఓటింగ్ సరళి, ఎదురైన సవాళ్లు, ఓటమికి కారణమైన అంశాలపై లోతైన విశ్లేషణ జరిగింది.ఈ సందర్భంగా గీత మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో ఓటమి ఎదురైనా, ప్రజాసేవ పట్ల తమ సంకల్పం ఏమాత్రం తగ్గలేదని స్పష్టం చేశారు. ప్రజల తీర్పును గౌరవిస్తూ, భవిష్యత్తులో మరింత బలంగా, సంఘటితంగా ముందుకు సాగాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షా సమావేశం ద్వారా పార్టీని గ్రామస్థాయిలో మరింత పటిష్టం చేయడం, ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం చేయడం, వచ్చే ఎన్నికల్లో విజయాన్ని సాధించేందుకు ఇప్పటి నుంచే కార్యాచరణ రూపొందించుకోవాలని నిర్ణయించారు.

ఓటమి తాత్కాలికమే... ప్రజలతో ఉన్న అనుబంధం శాశ్వతం అనే నమ్మకంతో,బిఆరెస్ నాయకత్వం ప్రజల మధ్యే ఉండి వారి సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉండాలని స్పష్టమైన సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమం లో నాయకులు అరుణ, సల్మాన్, రాకేష్, నర్సింహా స్వామి, జాడి గట్టయ్య, ఇబ్రహీం, సిరంగి రవి, శంకర్, లింగాల రామయ్య, అడుప మల్లయ్య, సాజిద్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.



# నిబంధనలు పాటించని ఇసుక క్వారీలపై చర్యలు తీసుకోవాలి



- **టీఎస్ ఎండి అండదండలతో రెచ్చిపోతున్న ఇసుక కాంట్రాక్టర్లు.**
- **తెలంగాణ భూమిపుత్ర ఆదివాసి సంఘం డిమాండ్.**

**డిసెంబర్ 21 డిడి 9 వార్త వెంకటాపురం.**

వెంకటాపురం మండల కేంద్రంలో తెలంగాణ భూమిపుత్ర ఆదివాసి సంఘం మండల కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ భూమిపుత్ర ఆదివాసి సంఘం మండల అధ్యక్షులు తాటి లక్ష్మణరావు మాట్లాడుతూ వెంకటాపురం మండలంలో ఒంటి చింతల, అబ్బాయి గూడెం, వీరభద్రవరం గ్రామాలకు గిరిజన సొసైటీలకు ఇసుక క్వారీలు మంజూరైనాయి రేసింగ్ కాంట్రాక్టర్లు పీసా చట్టాన్ని ఉల్లంఘించి అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్నారనిగిరిజన సొసైటీ ఇసుక క్వారీల్లో నిబంధనలు పాటించకుండా భారీ యంత్రాలను పెట్టి టిప్పర్ల ద్వారా ఇసుకను పట్టపగలే రోడ్డు మీదకి డంపింగ్ చేస్తున్నారని ఆయన అన్నారు ఈ విధంగా చేయడం వలన స్థానిక గిరిజనులకు ఉపాధి కల్పించే ప్రభుత్వ లక్ష్యం దెబ్బతింటుందని గిరిజన సహకార సొసైటీ సంఘాలు ఏర్పాటు చేసి ఉపయోగం లేదని ఆయన అన్నారు. ఇసుక క్వారీల్లో నిబంధనలు ఉల్లంఘించి అక్రమాలు జరుగుతున్న సంబంధిత టిఎస్ఎండిసి పిఓ కానీ రెవెన్యూ అధికారులు కానీ స్పందించకపోవడం హాస్యాస్పదంగా ఉందని ఆయన అన్నారు టి ఎస్ ఎం డి సి పి ఓ అండదండలతోటే రేసింగ్ కాంట్రాక్టర్లు రెచ్చిపోతున్నారని ఆయన విమర్శించారు సంబంధిత క్వారీలపై విచారణ జరిపి నిబంధనలు పాటించని ఇసుక క్వారీలను రద్దు చేయాలని ఆయన జిల్లా కలెక్టర్ కోరారు ఈ సమావేశంలో ఉండం రామచంద్ర ప్రసాద్ పూనెం పవన్ కుమార్ తెల్లం చంద్ చింత ప్రశాంత్ మడకం మహేష్ శ్రీనాథ్ పాయం గోవర్ధన్ వాసం ప్రవీణ్ పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరు మార్పుకు వ్యతిరేకంగా కాంగ్రెస్ భారీ నిరసన..

**పినపాక, డిసెంబర్ 21 (డి డి 9 వార్త)**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని 'వీబీ-జీ రామ్ జీ'గా మార్చాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం పినపాక మండలం ఈ. బయ్యారం క్రాస్ రోడ్ వద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామనాథం నాయకత్వంలో ఈ నిరసన చేపట్టగా, పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఉపాధి కార్మికులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా మానవహారాన్ని ఏర్పాటు చేసి తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. మహాత్మా గాంధీ పేరు దేశంలోని పేదలు, గ్రామీణ కార్మికులకు ఆశాభరోసాగా నిలిచిందని, అటువంటి పథకానికి పేరు మార్చడం



గాంధీజీ ఆశయాలకు విరుద్ధమని కాంగ్రెస్ నేతలు పేరం వెంకటేశ్వర్లు, కంది సుబ్బారెడ్డి పేర్కొన్నారు. ఉపాధి హామీ చట్టం వల్ల కోట్లాది గ్రామీణ కుటుంబాలకు ఉపాధి, ఆర్థిక భద్రత లభించిందని, ఆ పథకాన్ని బలహీనపరిచే ప్రయత్నాలను సహించబోమని వారు స్పష్టం చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం మాట్లాడుతూ, కేంద్రంలో ఉన్న భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ప్రజా సంక్షేమ పథకాలపై కత్తి పెట్టి, పేర్లు మార్చడం ద్వారా బాధ్యత నుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. ఉపాధి హామీ పథకంలో పని దినాలు, నిధులు పెంచాల్సిన అవసరం ఉన్న సమయంలో, పేరు మార్పుతో ప్రజల దృష్టిని మళ్లించాలనుకుంటోందని ఆరోపించారు. గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగం, వలసలు పెరుగుతున్న వేళ ఈ పథకాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని వారు తెలిపారు. నిరసనలో పాల్గొన్న కాంగ్రెస్ కార్యకర్తలు "మహాత్మా గాంధీ పేరు తొలగించడాన్ని అంగీకరించం", "ఉపాధి హామీ చట్టాన్ని కాపాడాలి" అంటూ నినాదాలు చేశారు. అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం శాంతియుతంగా ముగిసినప్పటికీ, కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకునే వరకు పోరాటం కొనసాగుతుందని కాంగ్రెస్ పార్టీ నేతలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు మెంబర్లు, తదితరులు పాల్గొన్నారు...

# మేడారం ఇంకా 38 రోజులె..!!

- **ఇంకా కొనసాగుతున్న గద్దెల పనులు,,**
- **24 న పగిడిద్దరాజు,గోవిందరాజు గద్దెలపై ప్రతిష్ట పూజలు,,**
- **మంత్రుల పర్యటనలు, పరశీలనలె పూర్తయెదెప్పుడొ,,**
- **ఆశా జనమంతా లేని పనులు,,**

**ఏటూరునాగారం క్రైం డిడి9 వార్త డిశంబర్ 21**

మేడారం మహజాతర సమీపిస్తుంది జనవరిలొ జరిగె మహజాతర సమ్మక్క సాలమ్మ దేవతల పండుగ నాలుగురోజుల పాటు అంగరంగవైభవంగా చేస్తారు ప్రపంచవ్యాప్తంగా ఈకుంభమేళకు హజరవుతుంటారు ఇంకా 38 రోజులు మాత్రమే మిగిలింది, మూడురకాల అత్యవసరమైన పనులు ఇంకాచేస్తేనె ఉన్నారు తక్కవ సమయంలొ ఈపనులు పూర్తయెనా? అనె సందేహలు వ్యక్తం అవుతున్నాయి, జాతరలో ఓకవైపున జాతర జరుగుతునె ఉంది మరొకవైపున లక్షలాది మందిభక్తలు ఉన్నారు, అయోమయం నెలకుంది,

**24న పగిడిద్దరాజు గోవిందరా జు గద్దెలపై ప్రతిష్ట,,!!**

నిర్మాణం పనులు పూర్తయిన పగిడిద్దరాజు, గోవిందరాజు గద్దెలపై 24 ప్రతిష్టపూజలు చేయనున్నారు ఇప్పటికె పగిడిద్దరాజు, గోవిందరాజు పూజారులు మొదటిదఫాగా కదిలించి పూజలు చేశారు, ఇప్పడు పూర్తిగా గద్దెలను భక్తుల మొక్కులకోసం సిద్దంచేసెందుకు సిద్దంగా ఉన్నారు,ఇందుకు దేవాదాయ శాఖ అధుకారులు కూడ పూజారులతొ ఈ వొమేకల వీరస్వామి చర్చించి తుదినిర్ణయం తెలిపారు,

**మంత్రుల పర్యటనలె కాని పనుల పూర్తి ఎప్పడో?**

జాతర పనుల పూర్తికి వారానికొ డెడ్ లైన్ విధించడమె అవుతుంది కాని పూర్తయె దాఖలాలు కానరావడం లేదనె



విమర్సలు వస్తున్నాయి, మంత్రుల పర్యటనలె కాని పనులను విధించిన గడువుకు పూర్తిచేసినట్లు కనిపించడం లేదనె ఆరోపనలు వస్తున్నాయి గద్దెలపై ప్రతిష్ఠ పూజల తేదిని కూడపూజారులు ప్రకటించారు, అధికారుల్లొ ఏమాత్రం భయం భక్తి లాంటివి లేకపోవడమె కారణం మంటున్నారు, గతనుభవాలను దృష్టిలొ పెట్టుకుని చేయాలని మొదట అధికారులు కూడా మంత్రలతొ ఏకీభవించారు,

**పెరుగుతున్న భక్తుల రద్దీ,,!!**

భక్తులరద్దీ రోజు రోజుకు పెరుగుతున్నారు ఆదివారం అయితె వేలాది లక్షకు పైగా వస్తున్నారు, గద్దెలు, ఐటిడి ఏ క్యాంపుకార్యాలయం, చిలకలగుట్ట, చెట్లకిందవిడిది చేస్తున్నారు, రోడ్లన్ని భక్తులవాహనాలతొ జాతర ఏరియా నిండుతుంది, గద్దొలపైన అయితె ట్రాఫిక్ జామ్ అయినట్లు భక్తులు ఉంటున్నారు అదుపుచేయడం ఎవరి వలనకూడా కావడం లేదు, క్కిక్కిరిసి రెండు, మూడు గంటల పాటు కిటకిటగా ఉంటూ మొక్కులు ఇస్తున్నారు,



# కృష్ణవేణి స్కూల్‌లో ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ

**మంథని డిసెంబర్ 21 (డిడి 9 వార్త);**

రామగిరి మండలంలోని కల్వచర్ల లోని కృష్ణవేణి స్కూల్ ప్రాంగణంలో యాజమాన్యం చంద్రుపట్ల తిరుపతి రెడ్డి, బర్ల శ్రీనివాస్ lu అయ్యప్ప స్వామి మహా పడిపూజ భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అందెసాధానందం అమ్మరాజు గానామృతాలతో భజన బృందం భక్తులను ఆధ్యాత్మికంగా అలరించింది. చిన్నారులు ప్రదర్శించిన సాంప్రదాయ నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. పూజా కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి ఆశీస్సులు పొందారు. భక్తిమయ వాతావరణంలో జరిగిన ఈ మహా పడిపూజ అందరి మనసులను పరవశింపజేసింది.

# మంథని అయ్యప్ప ఆలయంలో అగ్ని గుండాలు, మహా పడిపూజ ఘనంగా నిర్వహణ

**మంథని డిసెంబర్ 21 (డిడి 9 వార్త);**


మంథని అయ్యప్ప స్వామి దేవాలయంలో శనివారం రాత్రి అత్యంత ఆధ్యాత్మిక ఉత్సాహంతో మహా పడిపూజ ఘనంగా జరిగే కార్యక్రమం జరిగింది. శ్రీ నంబూద్రి గురుస్వామి ఆధ్వర్యంలో ఆలయంలో అగ్నిగుండాలు ఏర్పాటు చేసి వారికి సంబంధించిన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ శ్రద్ధాస్ఫూర్తితో కూడుకున్న కార్యక్రమంలో భక్తులు భారీగా పాలుపంచుకున్నారు మరియు స్వామివారి దర్శనం ద్వారా ఆర్షీయ ఆనందం పొందారు.

ఈ మహా పడిపూజలో ముఖ్యంగా ఆలయ కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని పూజకు శ్రద్ధాభక్తి చూపారు. గత కొన్ని సంవత్సరాలుగా పాటిస్తూ వస్తున్న సంప్రదాయానికి ఈసారి కూడా విశిష్ట ఘనోత్సవ వాతావరణం ఏర్పడింది.

అలాగే, కొండపర్తి దశరథం గురుస్వామి గారు 18వ సారి మాల వేసుకున్న విధంగా పూజను సిద్ధం చేశారు, దీని ద్వారా సంప్రదాయక సంప్రాప్తి మరింత ప్రాభవంతమైంది. ఈ కార్యక్రమం భక్తులతో నిండిన ఆధ్యాత్మిక దృశ్యాలు అందరికీ ఆవిష్కారం గా నిలిచింది.

ఇలాంటి వేడుకలు మంథని తీర ప్రాంతంలో bakthi పర్యాయ వాతావరణాన్ని పునః సృష్టించాయి మరియు భక్తుల ఆధ్యాత్మిక ప్రయాణంలో మరింత ఉత్సాహాన్ని నింపాయి.







# మేడారం సమ్మక్క దేవాలయం నిర్మాణం విశిష్టత

- **తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా నిర్మిస్తున్న మేడారం సమ్మక్క సారలమ్మ దేవాలయం విశిష్టతను అధికారులు విడుదల చేశారు.**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ఎడమ వైపు పిల్లర్ సమ్మక్క తల్లి యొక్క వంశం గూర్చి తెలుపుతుంది .. మొదటి బొమ్మ అయిదు పలకలు ఉంటాయి. ఆది సమ్మక్క తల్లి 5 వ గొట్టు వారి రాజ్య సింబల్ రెండవది పూర్వ కాలం లో కోయలు ఏ వంశం చెందిన వారు ఏ గొట్టు గోత్రం అని గుర్తు పట్టడం కోసం నుదుటి బొట్టు పెట్టుకునే వారి త్రిశూలం పోలిన ఈ గుర్తు సమ్మక్క తల్లి వంశం నుదుటి బొట్టు మూడవ సింబల్ 5 నిలువు గీతలు సమ్మక్క తల్లి అయిదవ గొట్టు వంశం అని తెలుపుతుంది. నాల్గవ సింబల్ నక్షత్రం గుర్తు సమ్మక్క తల్లి నక్షత్రం రూపం లో ఉంటుంది. ఆకాశం లో అని భావిస్తారు. కోయలు

స్వస్తిక్ అనేది సిద్ధబోయిన వారు పూజ విధానం లో ఉపయోగించే అతి ముఖ్యమైన సింబల్ దీనిని కుంకుమ తో వేస్తారు. సిద్ధబోయిన వారి మూడు బోట్ల పైన ఈ సింబల్ పూర్వకాలం నుండి వస్తున్న ఆచారం. దాని అర్థం భూమి తన చుట్టూ తాను కుడి నుండి ఎడమకు తిరుగుతుంది. 9 గ్రహాలు కూడా కుడి నుండి ఎడమకు తిరుగుతాయి సముద్రం లో గాని నీటిలో గాని సుడి గుండం కుడి నుండి ఎడమకు తిరుగుతుంది సుడి గాలి కుడి నుండి ఎడమకు తిరుగుతుంది. వృక్షాల తీగలు కుడి కుండీ ఎడమకు తిరుగుతాయి. ఇలా పకృతి సిద్ధాంతం లో ప్రతి కదలిక కుడి నుండి ఎడమకు ఉంటుంది. కాబట్టి పకృతి పకృతి నీ దైవంగా ఆరాధించే సింబల్ గా స్వస్తిక్ నీ దైవంగా కొలుస్తాం.

ఇది బయటి సమాజం ఎడమ నుండి కుడి కి వాడే సాధారణ స్వస్తిక్ కాదు

కింద ఇది ఆదివాసీల ఆలయం ప్రాంగణం అనేలా అడవి దున్న కొమ్ములు నెమలి ఈకల తో కోయ నృత్యం వేస్తున్న సందర్భం.

# కొత్తగా విజయం సాధించిన సి పి ఐ గ్రామ వార్డు సభ్యులను సన్మానించిన సిపిఐ నాయకులు

**మణుగూరు.డిసెంబర్ 21 (డి డి 9వార్త)**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం లోని సమితిసింగారం గ్రామ పంచాయతీ లోని రెండు వార్డులు, గుట్ట మల్లారం 1వార్డు,కూనవరం గ్రామపంచాయతీ లోని రెండు వార్డులు మొత్తం ఐదుగురు వార్డు మెంబర్లను ఆదివారం నాడు మణుగూరు సిపిఐ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సరెడ్డి.పుల్లారెడ్డి హాజరై మాట్లాడుతూ..గెలుపు ఓటములు సహజమని, ఎన్నికలలో గెలిచినటువంటి వార్డు మెంబర్ లు గ్రామాల్లో ఉన్నటువంటి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని,గ్రామస్థులతో మమేకమై ముందుకు సాగాలని,ఎల్లవేళలా పార్టీ మీకు అండగా నిలుస్తుందని ధైర్యంగా ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని వారికి పిలుపునిచ్చారు. అనంతరం సమితిసింగారం గ్రామపంచాయతీ నుండి గెలుపొందిన వార్డు మెంబర్ లు వజ్జ వెంకటేశ్వర్లు(9వ వార్డు), వేర్పుల నరేష్(12వ వార్డు), గుట్ట మల్లారం పంచాయతీ నుండి దేవర బోయిన మౌనిక (7వ వార్డు),కూనవరం గ్రామ పంచాయతీ నుండి గెలుపొందిన లోకేష్(3వ వార్డు), పాయం పద్మ (11వ వార్డు) లను నాయకులు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మున్నా. లక్ష్మీ కుమారి, సిపిఐ జిల్లా సమితి బాధ్యులు జంగం.మోహనరావు, ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.లక్ష్మీ నారాయణ,మణుగూరు మండల కార్యదర్శి జక్కుల.రాజబాబు, పట్టణ కార్యదర్శి దుర్గ్యాల.సుధాకర్, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ మణుగూరు బ్రాంచ్ కార్యదర్శి వై.రాంగోపాల్, జిల్లా సమితి సభ్యులు ఎడారి.రమేష్, రైతు సంఘం జిల్లా నాయకులు మంగి.వీరయ్య, ఏఐటియుసి మండల అధ్యక్షులు రాయల బిక్షం, పాయం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా కూల్చివేసిన కాంగ్రెస్ గుండాలపై చర్యలు తీసుకోవాలి...

- **రామగుండంలో చేతకాని పాలనపై మండిపాటు...**
- **బీజేపీ నియోజకవర్గ ఇంచార్జ్ కందుల సంధ్యారాణి డిమాండ్...**

**పెద్దపల్లి బ్యూరో డిసెంబర్ 21 (డిడి 9 వార్త):**

రామగుండం పట్టణంలో అభివృద్ధి పేరుతో జరుగుతున్న అక్రమ కూల్చివేతలు ప్రజల జీవితాలను అస్తవ్యస్తం చేస్తున్నాయని, ఈ దౌర్జన్య పాలనకు తక్షణమే అడ్డుకట్ట వేయాలని రామగుండం బీజేపీ నియోజకవర్గ ఇంచార్జ్ కందుల సంధ్యారాణి డిమాండ్ చేశారు. అక్రమంగా కూల్చివేతలకు పాల్పడిన కాంగ్రెస్ గుండాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని, బాధితులను బెదిరింపులకు గురి చేసిన వారిపై కేసులు నమోదు చేయాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు.రామగుండంలో కూల్చివేతల సందర్భంగా బాధితులను భయపెట్టి, ఫోన్ ద్వారా బెదిరింపులకు పాల్పడిన ఘటనలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని సంధ్యారాణి పేర్కొన్నారు. అసలు ఎవరి ఆదేశాలతో బాధితులకు ఫోన్‌లో మాట్లాడించారో, ఆ ఫోన్‌లో మాట్లాడిన అజ్ఞాత వ్యక్తి ఎవరో, కూల్చివేయమని చెప్పిన నాయకుడికి ఎవరు అధికారం ఇచ్చారో కాంగ్రెస్ నాయకులు దమ్ముంటే బహిరంగంగా వెల్లడించాలని ఆమె సవాల్ విసిరారు. అధికార దుర్వినియోగంతో ప్రజల ఆస్తులను నాశనం చేస్తూ, ప్రశ్నించే గొంతులను అణిచివేసే ప్రయత్నాలు సాగుతున్నాయని ఆమె ఆరోపించారు. రామగుండంలో చేతకాని పాలన కొనసాగుతోందని, కూల్చివేతల పేరుతో ప్రజలను భయభ్రాంతులకు గురి



చేస్తూ రౌడీయిజానికి పాల్పడుతున్నారని సంధ్యారాణి మండిపడ్డారు.నిబంధనలు, చట్టాలు పక్కనపెట్టి రాజకీయ అహంకారంతో కూల్చివేతలు చేపట్టడం ప్రజాస్వామ్య విరుద్ధమని ఆమె వ్యాఖ్యానించారు. బాధితులకు ముందస్తు నోటీసులు,ప్రత్యామ్నాయాలు లేకుండా కూల్చివేతలు చేయడం అమానుషమని అన్నారు. అక్రమంగా కూల్చివేతలకు గురైన సిరిశెట్టి మల్లేష్ కుటుంబానికి న్యాయం జరగాలని సంధ్యారాణి డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి బీజేపీ పార్టీ తరపున పూర్తి స్థాయి అండగా నిలుస్తామని, న్యాయం జరగకపోతే ఆందోళన కార్యక్రమాలకు కూడా సిద్ధమవుతామని ఆమె హెచ్చరించారు. ప్రజల హక్కుల కోసం బిజెపి పార్టీ తరపున పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. రామగుండంలో జరుగుతున్న కూల్చివేతల పరిణామాలను ప్రజలు గమనించాలని, దౌర్జన్య పాలనకు వ్యతిరేకంగా చైతన్యవంతం కావాలని సంధ్యారాణి పిలుపునిచ్చారు. అక్రమ విధానాలను అడ్డుకుని చట్టబద్ధ పాలనను నిలబెట్టేందుకు ప్రజలు ఒక్కటై నిలవాలని ఆమె కోరారు. ప్రజల ఆస్తులు, జీవనాధారాలను కాపాడే వరకూ బీజేపీ పోరాటం ఆగదని స్పష్టం చేశారు.

# నేడు సర్పంచ్ ల పదవికి ప్రమాణ స్వీకారం

**డిడి9వార్త:కన్నాయిగూడెం:-**



కన్నాయిగూడెం మండలంలోని నూతనంగా ఎన్నికైన పంచాయతీ పాలకవర్గాలు కొలువుదీరేందుకు ముహూర్తం ఖరారైంది. ఈనెల 22న కొత్త సర్పంచ్లు, ఉప సర్పంచ్లు, వార్డుసభ్యులు ప్రమాణ స్వీకారం చేయనున్నారని ఎంపీడీఓ అనిత ఒక ప్రకటనలో తెలిపారు. ముందుగా ఈ నెల 20న ప్రమాణస్వీకారం చేయించాలని నిర్ణయించగా, ముహూర్తం బాగాలేదని సర్పంచ్ విజ్ఞప్తుల మేరకు తేదీలో మార్పులు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మూడు విడతల్లో ఎన్నికైన సర్పంచ్లు, వార్డు సభ్యులంతా ఒకే రోజు 22వ తేదీన ప్రమాణస్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించనున్నారు. ఆ రోజు నుంచి ఐదేళ్ల కాలపరిమితతో నూతన పాలకవర్గాలు కొనసాగనున్నాయని తెలిపారు.

# నేడు అధికారికంగా పదవీ ప్రమాణ స్వీకారం..

**పినపాక, డిసెంబర్ 22( డి డి 9 వార్త)**



స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందిన ప్రజాప్రతినిధులు నేడు, సోమవారం అధికారికంగా పదవీ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయిన అనంతరం సంబంధిత అధికారులు నియమ నిబంధనల ప్రకారం ప్రమాణం చేయించన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, స్థానికులు హాజరై నూతన ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుని గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని ప్రమాణ స్వీకారం చేసిన వారు . పారదర్శక పాలన, ప్రజా సమస్యల పరిష్కారం, మౌలిక సదుపాయాల అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు...

# నూనె లింగయ్య తండ్రికి నివాళులర్పించిన బిఆర్ఎస్ నాయకులు

**మంగపేట,డిసెంబర్ 21డీడీ 9 వార్త**

మంగపేట మండల బీఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు నూనె లింగయ్య తండ్రి నూనె కనకయ్య ఉదయం మృతి చెందారు. ఈ నేపథ్యంలో వారి పార్థివదేహానికి మంగపేట మండలానికి చెందిన భారత రాష్ట్ర సమితి బీఆర్ఎస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి, తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తాటి కృష్ణ, చిట్టీమల్ల సమ్మయ్య, అయూబ్, యాలవర్తి శ్రీనివాస్, బుట్టో, గుడివాడ శ్రీహరి, సత్యనారాయణ, సింగారిబోయిన నర్సయ్య, మహిళా నాయకురాలు కాటూరి సుగుణ, గ్రామ కమిటీ అధ్యక్షులు ఉడుగుల శ్రీనివాస్, రూప భద్రయ్య, పుల్లారావు తదితరులు పాల్గొన్నారు. నూనె కనకయ్య మృతి పార్టీకి, గ్రామానికి తీరని లోటని నాయకులు పేర్కొన్నారు.



# రోగాలకు నిలయంగా మారుతున్న గోదావరిఖని ప్రాంతం

- **రామగుండం పారిశ్రామిక ప్రాంత మనుగడ ప్రశ్నార్థకం కాలుష్యం కోరల్లో ప్రజానికం**
- **కాలుష్యన్ని నిర్మూలించే ఫ్లూ గ్యాస్ డీసల్ఫ్యూరైజేషన్ (FGD) వ్యవస్థలను ఏర్పాటు చేయాలి**
- **పర్యావరణ కాలుష్య వ్యతిరేక పోరాటానికి త్వరలో శ్రీకారం చూడుదాం**
- **పార్టీలకతీతంగా పోరాడుదాం మన ఊరుని మన ప్రజలను కాపాడుకుందాం.**

**డిడి9వార్త /రామగుండం డిసెంబర్ 22:**

రామగుండం గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతం ఒకప్పుడు 'దక్షిణ భారత బొగ్గు రాజధాని' గా విద్యుత్తు వెలుగులు పంచిన పారిశ్రామిక కేంద్రంగా దేశానికే గర్వకారణంగా ఉండేది. కానీ, నేడు అది 'మరణించే పట్టణం' (డయ్యింగ్ సిటీ) ముద్రను మోస్తూ, కాలుష్యం, నిరుద్యోగం, వలసల చీకట్లో మగ్గుతోందని, మన భవిష్యత్తు, మన పిల్లల ఆరోగ్యం, మన భూమి మనుగడ ప్రమాదంలో పడ్డాయని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ పేర్కొన్నారు.పర్యావరణ కాలుష్యం సింగరేణి 70 వేల ఎకరాలకు పైగా భూమిని సేకరించిందని మైన్ క్లోజర్ అగ్రిమెంట్లు అమలు చేయబడలేదని, మైన్ క్లోజర్ నిబంధనలు (MoEFCC మార్గదర్శకాలు) పాటించకపోవడం చట్టవిరుద్ధమని, ఇది భూమిని, నీటిని శాశ్వతంగా నిరుపయోగంగా మార్చి, జీవవైవిధ్యాన్ని దెబ్బతీస్తుందని అన్నారు.పునరావాసం మరియు పర్యావరణ పునరుద్ధరణ జరగాలని, జనసాంద్రత పతనం 2001లో 4,70,000 ఉన్న జనాభా 2011 నాటికి 2,30,000కి తగ్గింది. ఇది కేవలం వలస కాదు, ఇది ఒక పారిశ్రామిక విధ్వంసం అన్నారు.డీ ఇండస్ట్రాలైజెషన్ యొక్క క్లాసిక్ లక్షణం డెట్రాయిట్ (USA) వంటి నగరాల్లో మాదిరిగా, ఉద్యోగాలు తగ్గడం, కాలుష్యం పెరగడం వల్ల నివాసయోగ్యత తగ్గి, పట్టణం భూత పట్టణం (ఘోస్ట్ టౌన్ ) వైపు పయనిస్తోందన్నారు.పర్యావరణ కాలుష్య కేంద్రం ఎన్టిపిసి , సింగరేణి OCPలు/UG గనులు, అర్ఎఫ్సిఎల్, అల్ట్రాటెక్ సిమెంట్ మరియు ఎస్టీపిఎస్ జైపూర్ మొత్తం 5,400 మెగావాట్లు విద్యుత్ ఉత్పత్తి అవుతుందన్నారు.5,400 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేవలం 2,000 చ.కి.మీ పరిధిలో కేంద్రీకృతం కావడం ప్రపంచ రికార్డుగా ఉందని,ఇది అత్యంత తీవ్రమైన కాలుష్యానికి దారితీస్తుందన్నారు. బొగ్గు ఆధారిత కాలుష్యం (PM2.5, SO2, NOx, భార లోహాలు) ఆరోగ్య అత్యవసర పరిస్థితిని సృష్టిస్తుందని, జల కాలుష్యం పరిశ్రమల వ్యర్థ జలాలు (యాష్, అమ్మోనియా, యూరియా రసాయనాలు) ఎస్టీపి (సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్) లేకుండా నేరుగా గోదావరినదిలో కలవడం జరుగుతుందని, ఇది జల కాలుష్య నిబంధనల (వాటర్ పోల్యూషన్



యాక్ట్ 1974) యొక్క దారుణ ఉల్లంఘన అని ఎన్టిపిసి యాష్ మిశ్రమంతో కూడిన మురుగునీరు, RFCL రసాయనాలు గోదావరినది జీవరాశిని, నదీ పరీవాహక ప్రాంత ప్రజల ఆరోగ్య భద్రతను ధ్వంసం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేసారు. ఎన్టిపిసి 2,400 MW, జెన్కో 800 MW, సింగరేణి ఎస్టీపిఎస్ 800 MW అదనపు విస్తరణ కోసం ప్రయత్నాలు. 5,400 మెగావాట్లకే భరించలేని కాలుష్యం ఉండగా, మరో 4,000 మెగావాట్ల విస్తరణ అంటే, మొత్తం 9,400 మెగావాట్లు అవుతుందని, ఇది కేవలం మన ప్రాంతాన్ని కాలుష్య నరకం" (పొల్యూషన్ హెల్ ) గా మార్చడమే అని అన్నారు. పర్యావరణ అనుమతులు, పబ్లిక్ హియరింగ్‌లు కేవలం మొక్కుబడిగా మారుతున్నాయన్నారు.భారతదేశంలో గాలి కాలుష్యం వలన ఏటా 1920 లక్షల మరణాలు సంభవిస్తున్నాయని, మన ప్రాంతం ఈ మరణాల సంఖ్యకు అత్యధికంగా దోహదపడుతుందని,

PM 2.5, PM 10 వంటి సూక్ష్మ కణాలు ఊపిరితిత్తుల క్యాన్సర్, గుండె జబ్బులు, ఆస్తమా, శ్వాసకోశ, కిడ్నీ వ్యాధులకు ప్రధాన కారణమని, బొగ్గు బూడిదలో ఉండే ఆర్సెనిక్, లెడ్, పాదరసం వంటి భార లోహాలు (హెవీ మెటల్స్ ) పుట్టబోయే పిల్లల నాడీ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతాయన్నారు.

పంట పొలాలు, చెట్లు, పశుపక్షాదులు బొగ్గు నుంచి వచ్చే సల్ఫర్ డయాక్సైడ్ (SO2) ఆమ్ల వర్షాలకు (ఆసిడ్ రైన్) కారణమవుతుందని, ఇది పంట దిగుబడిని తగ్గిస్తుంది, అడవులను నాశనం చేస్తుందన్నారు.

మన పోరాటం మన భవిష్యత్తు పరిష్కార దిశగా కార్యాచరణ మన ప్రాంతం మరణించకూడదని దాని గత వైభవాన్ని తిరిగి తీసుకురావాలంటే, కేవలం ఉద్యోగాల ఆశతో మరిన్ని కాలుష్య ప్రాజెక్టులను ఆహ్వానించడం ఆత్మహత్యాసదృశమని పరిష్కారం కాలుష్య నియంత్రణ మరియు భవిష్యత్ ప్రణాళికలో ఉంటుందన్నారు.

పరిశ్రమల కాలుష్య విస్తరణను ఆపాలి, ఎన్టీపిసి, టీఎస్ జెన్కో, సింగరేణి ఎస్టీపిఎస్ ప్రతిపాదిత అదనపు థర్మల్ విద్యుత్ యూనిట్లను తక్షణమే రద్దు చేయాలని ఈ ప్రాంతంలో మరో మెగావాట్ బొగ్గు ఆధారిత విద్యుత్తును అనుమతించకూడదని,

మైన్ క్లోజర్ & STP అమలు మూసివేసిన గనుల్లో చట్టబద్ధంగా మైన్ క్లోజర్ అగ్రిమెంట్‌ను అమలు చేయాలని, గోదావరిలోకి వ్యర్థ జలాలు వదలడానికి ముందే, పరిశ్రమలు ఖచ్చితంగా సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌లను (STP) మరియు కామన్ ఎఫ్లుయెంట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌లను (CETP) ఏర్పాటు చేయాలని,

కాలుష్యానికి జరిమానాలు, కాలుష్య ఉల్లంఘనలకు CPCB/SPCBలు కఠిన చర్యలు, భారీ జరిమానాలు విధించాలని డిమాండ్ చేసారు.థర్మల్ విద్యుత్తుపై కాకుండా, సౌర మరియు పవన విద్యుత్ వంటి పునరుత్పాదక శక్తి (రెన్యువబుల్ ఎనర్జీ ) ప్రాజెక్టులను రామగుండంలో నెలకొల్పాలని, ఇది కాలుష్యం లేని ఉద్యోగాలను సృష్టిస్తుందని,నైపుణ్య అభివృద్ధి మరియు ఉపాధి సింగరేణి, NTPCలలో తగ్గుతున్న రెగ్యులర్ ఉద్యోగాల స్థానంలో, యువతకు గ్రీన్ టెక్నాలజీలు, IT, సేవల రంగంలో నైపుణ్య శిక్షణ ఇచ్చి, వలసలను నివారించేలా స్థానిక ఉపాధిని ప్రోత్సహించాలని పేర్కొన్నారు.

కాలుష్య రహిత ప్రాంతం కావాలంటే రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు తక్షణమే ఫ్లూగ్యాస్ డీసల్ఫరైజేషన్ (FGD) అంటే బొగ్గు వంటి శిలాజ ఇంధనాలను మండించినప్పుడు వెలువడే వ్యర్థ వాయువుల (ఫ్లూగ్యాస్) నుండి సల్ఫర్ డయాక్సైడ్ (SO□) ను తొలగించే ప్రక్రియ. ఈ ప్రక్రియలో, సున్నపురాయి లేదా సున్నం వంటి క్షార పదార్థాలను ఉపయోగించి SO□ను తటస్థీకరించి, ఆమ్ల వర్షానికి కారణమయ్యే కాలుష్యాన్ని నివారిస్తారు, తద్వారా పర్యావరణాన్ని మరియు ప్రజారోగ్యాన్ని కాపాడతాయన్నారు.ఇక ప్రజా ఉద్యమం చేపడితేనే తప్ప మన ఉరిని మనం కాపాడుకోలేమని

ఐకమత్యంగా పోరాడాలని త్వరలో ఉద్యమానికి శ్రీకారం చూడదామని లాయర్లు, డాక్టర్లు, మేధావులు, విద్యార్థులు యువతి, యువకులు, ఉద్యోగులు, రైతులు, కార్మికులు అందరూ కలిసి ఒకే వేదికపైకి రావాలని ఇది పార్టీలకు అతీతమైన, మన ఉనికికి సంబంధించిన పోరాటం అన్నారు.కాలుష్య విస్తరణకు ప్రయత్నిస్తున్న ప్రభుత్వాలనను ప్రజాప్రతినిదులను నాయకులను నిలదిద్దాం వారి ప్రణాళికలు అభివృద్ధి కాదు, అనారోగ్యం మరియు విధ్వంసం అని గట్టిగా నినదిద్దాం,

అభివృద్ధికి వెలుగులు పంచిన మన ప్రాంతం, కాలుష్యం కారణంగా చీకటిలోకి జారుకోకూడదని మనం ప్రశ్నిస్తేనే మన తరానికి, భావితరాలకు స్వచ్ఛమైన గాలి, నీరు, భూమిని అందించగలం. కాలుష్య వ్యతిరేక పోరాటాంలో పాల్గొని

మన గొంతుకను బలంగా వినిపిద్దాం, కాలుష్య రహిత రామగుండం కోసం కలిసి పోరాడుదాం అని దినేష్ పిలుపునిచ్చారు.

## ప్రజలకు ఇబ్బందులు కలిగించ వద్దు

**భూపాలపల్లి డిసెంబర్ 21 ( డిడి 9 వార్త )**

గ్రామపంచాయతీ పాలక వర్గ ప్రమాణ స్వీకరోత్సవాల సందర్భంగా ప్రజలకు ఇబ్బదులు కలిగించ వద్దని భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్ సూచించారు. ఆదివారం నాడు ఆయన విలేకరుల తో మాట్లాడుతూ గ్రామపంచాయతీలలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు,వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవాలు జరగనున్న నేపథ్యంలో, ఆయా కార్యక్రమాలను ప్రజలు ఎన్నికైన ప్రజాప్రతినిధులు అందరూ ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని అన్నారు. ప్రమాణ స్వీకార కార్యక్రమాలు వేడుకల సందర్భంగా డీజేలు, భారీ శబ్ద వ్యవస్థలు వినియోగించరాదని, అలాగే ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా ర్యాలీలు, రోడ్లపై ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే చర్యలు చేపట్టరాదనిసూచించారు. పోలీస్ నిబంధనలను అతిక్రమించినట్లయితే, సంబంధిత వ్యక్తులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని స్పష్టం చేశారు. కావున గ్రామ ప్రజలు, ఎన్నికైన ప్రజాప్రతినిధులు అందరూ పోలీస్ శాఖకు సహకరించి, శాంతియుతంగా ప్రమాణ స్వీకారోత్సవాలను విజయవంతంగా నిర్వహించుకోవాలని ఆయన తెలిపారు.



## పంచాయతీరాజ్ డైరెక్టర్ గుమ్మడి సోమయ్యకు ఘన సన్మానం

**మంగపేట, డిసెంబర్ 21డీడీ 9వార్త**

మంగపేట మండలం కమలాపురం గ్రామంలో ఇటీవల నూతనంగా నియమితులైన పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్యకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కమలాపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు బేవర సత్యానారాయణ శాలువాతో సన్మానించి, కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, యువత నాయకులు డైరెక్టర్ సోమయ్యను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ కష్టపడిన ప్రతి కార్యకర్తను గుర్తించి తగిన ప్రాధాన్యత కల్పిస్తుందని అన్నారు. పార్టీ విజయానికి మంగపేట మండలం పూర్తి బాధ్యతతో పనిచేసిందని పేర్కొంటూ,



అందుకు మంత్రి సీతక్క, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ మండలానికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారని గుర్తు చేశారు. కార్యకర్తలందరినీ తాను ఆత్మ బంధువులుగా భావిస్తున్నానని, పార్టీని గెలిపించేందుకు స్వచ్ఛందంగా బాధ్యతలు తీసుకున్న వారిని ఎన్నటికీ మర్చిపోనని హామీ ఇచ్చారు. తనపై అభిమానంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కల ఆశీస్సులతో ఈ బాధ్యత దక్కిందని పేర్కొన్నారు. ఈ పదవికి తనను ప్రతిపాదించి మద్దతిచ్చిన పైడాకుల అశోక్‌కు ప్రత్యేకంగా రుణపడి ఉంటానని అన్నారు. ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి శ్రేయస్సే తన అభిమతంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం సన్మాన కార్యక్రమానికి హాజరైన ప్రతి కార్యకర్తకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మహిళ జయరాం రెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శానం నిర్మల, ప్రధాన కార్యదర్శి చింత చంద్రావతి, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షుడు పెద్ద నరసింహారావు, జిల్లా కార్యదర్శి తూడి భగవాన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింత పున్నారావు, తాడువాయి పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ పాక సాంబయ్య, మిమ్మల్ని రాంబాబు, ఐరెడ్డి సాంబ రెడ్డి, బట్టర్ సెట్టి గౌతం కుమార్, మాజీ ఎంపీటీసీ చింత సురేష్, తోట అశోక్, అజ్మీర రాజు, గుగులోతు నవీన్, తలారి గోపి, మైముద్దీన్, దాసరి బుజ్జి, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షురాలు మిరియాల శైలజ, వడ్లకొండ భాను, పోలసాని సరళ, ఎస్కే అనిత, కవిత తదితరులు పాల్గొన్నారు.

# సె(హె)ల్ టవర్..

- **ఏజెన్సీలోని చట్టాలన్నీ నిర్వీర్యం చేస్తున్నవైనం**
- **అగ్ర సంస్థలకు అనుమతులివ్వడంలో అధికారుల అత్యుత్సాహం**
- **ప్రజా పాలన రాజ్యంలో ప్రజలకు తీరని అన్యాయం**
- **పైసలు ఉంటే ఏ పత్రాలకైనా పర్మిషన్స్ కాయం**
- **ప్రజా ఆరోగ్యాన్ని ఫణంగా పెట్టి ధనం పై దృష్టి పెడుతున్న దృశ్యం**
- **కాసులకు కక్కుర్తి పడి కర్తవ్యాన్ని మరచి వ్యవహారం**
- **ఏజెన్సీ చట్టాలను అతిక్రమించి సెల్ టవర్లకు అనుమతులిస్తున్నదైన్యం**
- **ప్రభుత్వ అధికారులపై ప్రజలకు సన్నగిల్లుతున్న నమ్మకం**
- **అవినీతిపరులకు అడ్డాగా మారిన ఏజెన్సీ గడ్డ...**

**చర్ల, డిసెంబర్ 21 (డిడి 9 వార్త )**

ఏజెన్సీలో అవినీతికి అంతేలేకుండా పోయింది. ప్రజల ప్రమేయం లేకుండా అధికారులు అగ్ర సంస్థలకు అడ్డగోలు అనుమతులు ఇస్తూ ఏజెన్సీ చట్టాలకు తూట్లు పొడుస్తున్నారని అధికారులపై అభియోగాలు వినిపిస్తున్నాయి. అధికారుల అండతో ఏజెన్సీని ఏలుతూ అమాయకపు ప్రజలను వెర్రి వాళ్లను చేస్తూ వారిని దోచుకుంటూ వారిపై పెత్తనం చెలాఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్థానికుల అభిప్రాయాలతో సంబంధం లేకుండా అగ్ర సంస్థలకు లబ్ది చేకూర్చే విధంగా స్థానిక అధికారులు వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తుందని దుయ్యబట్టారు. చర్ల మండల కేంద్రంలో బస్టాండ్ రోడ్డులో గల అయ్యప్ప హోటల్ వెనుక అది కూడా పెట్రోల్ బంక్(hp) పక్కనే సెల్ టవర్ నిర్మించడం ఏమిటని, ప్రతిరోజు వేల సంఖ్యలో ప్రజలు సంచరిస్తూ ఉండే ప్రదేశంలో ప్రధానంగా జనావాసాల మధ్యలో సెల్ టవర్ నిర్మాణాలు ఎలా సాధ్యమని ఆక్షేపిస్తున్నారు. ప్రజలు నివసించే ప్రదేశాలకు దూరంలో నిర్మించాల్సిన సెల్ టవర్ ను ఏ ఉద్దేశంతో పంచాయతీ అధికారులు ఊరి నడి మధ్యలో నిర్మించడానికి అనుమతులు ఇచ్చారని ఆరోపిస్తున్నారు. ధనానికి దాసోహం అయి ప్రజలకు ద్రోహం చేస్తున్న అధికారులను, ఏజెన్సీలోని 1/70 చట్టాన్ని నిర్లక్ష్యం చేస్తూ పెసా(pesa)చట్టాన్ని పక్కనపెట్టి గ్రామ సభ తీర్మాణం చేయకుండా నిబంధనలను తుంగలో తొక్కి ఇష్టానుసారంగా అనుమతులను ఇవ్వడం వెనుక ఉన్న సారాంశం ఏమిటని ఇలాంటి అవినీతి అధికారులను తక్షణమే తొలగించాలని ధ్వజమెత్తారు. నివాస ప్రదేశాలలో సెల్ టవర్లల నిర్మాణం తో జరిగే పరిణామాలు వాటి ప్రభావం వలన జరిగే అనర్ధాలు,



దుష్ప్రభావాలను దృష్టిలో ఉంచుకొని వ్యవహరించాలని స్థానికులు కోరుతున్నారు. స్థల యజమాని అనుమతితో ఒప్పందం కుదుర్చుకుంటే సరిపోతుందా, స్థానికుల అనుమతులతో, సమ్మతితో సంబంధం లేదా అని ప్రశ్నిస్తున్నారు. ప్రజల ఆరోగ్యాన్ని ఫణంగా పెట్టి ధనార్జనే ధ్యేయంగా పెట్టుకోవడం ఎంతవరకు సమంజసమని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. నూతనంగా నిర్మిస్తున్న 40 మీటర్ల ఎత్తైన ఎయిర్టెల్ సెల్ టవర్ నుంచి వెలువడే రేడియేషన్ ప్రభావం మూలంగా సమీపంలో నివసించే ప్రతి ఒక్కరికి ఆరోగ్యపరమైన సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ముఖ్యంగా ఈ రేడియేషన్ తో అధికంగా క్యాన్సర్ వ్యాధి బారిన పడుతున్న వారి సంఖ్య అధికమవుతుందని గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఈ నేపథ్యంలో పంచాయతీ అధికారులు సెల్ టవర్ కు ఇచ్చిన అనుమతులు చెల్లవని ఆరోపించారు. ఈ విధమైన నిర్మాణాలను ఆవాసాలకు దూరంగా ప్రజలకు ఏ నష్టం వాటిల్లకుండా ఉండేలా అనుమతులను ఇవ్వాలని ఈ మేరకు నిర్ణయం తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ఏ ప్రభుత్వాలైన ప్రజల హక్కులకు భంగం కలిగించేవిగా ఉండకూడదని, చట్టాలను అపహాస్యం చేసేవిగా ఉండకూడదని వ్యాఖ్యానించారు. ఏజెన్సీని బడా బాబుల చేతుల్లో పెట్టి అక్రమ మార్గాల్లో ఆర్జిస్తు అవినీతికి పట్టం కట్టి అభివృద్ధికి మోకాలడ్డి అధికారులు పబ్బం గడుపుతున్నారన్నారు. పెసా చట్టాలను అతిక్రమించి అడ్డగోలు అనుమతులను మంజూరు చేసి ఆదివాసీ గ్రామాలను అంధకారంలోకి నెడుతున్నారని తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. ప్రజల సంక్షేమం పట్ల నిర్లక్ష్యం వహిస్తూ అధికార దుర్వినియోగం చేస్తున్న అధికారులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ఆరోగ్యాలపై పడే చెడు ప్రభావాన్ని గుర్తించి ప్రజల సంక్షేమానికి పాటుపడే విధంగా ఉన్నతాధికారులు నిర్ణయం తీసుకోవాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారులకు సెల్ టవర్ పై అభ్యంతరాలు తెలుపుతూ రాబోయే రెండు రోజుల్లో స్థానికులు వినతి పత్రాన్ని అందజేస్తామన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని తక్షణమే సెల్ టవర్ నిర్మాణాలను ఆపివేసి వాటి అనుమతులు రద్దు చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు

# జీ రామ్ జీ బిల్లు పై నిరసన

- **ఎంజీఎన్ఆర్ఈజిఏ పేరు మార్పును అంగీకరించం : పొదెం వీరయ్య**
- **పథకాల పేర్లు మార్చితే ప్రజల ఆకలి తీరదు.**
- **డా.మన్మోహన్ సింగ్ సంక్షేమ పథకాన్ని కించపరిచే కుట్ర : తోట దేవీ ప్రసన్న**
- **కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు చర్ల మండల కేంద్రంలో నిరసన**

**చర్ల, డిసెంబర్ 21(డిడి 9 వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు మేరకు బీజేపీ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ( ఎంజీఎన్ఆర్ఈజీఏ )ను రద్దు చేస్తూ, దాని పేరును వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గార్ అండ్ ఆజీవికా మిషన్ (గ్రామీణ్) '( వీబీ జీ రామ్ జీ ) గా మార్చి కొత్త బిల్లును పార్లమెంట్లో ఆమోదింపజేసిన చర్యకు నిరసనగా, ఈరోజు భద్రాచలం నియోజకవర్గం చర్ల మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ శ్రీ పొదెం వీరయ్య, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు తోట దేవీ ప్రసన్న హాజరయ్యారు. ఈ సందర్భంగా పొదెం వీరయ్య మాట్లాడుతూ కోట్లాది గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించిన చారిత్రాత్మక సంక్షేమ పథకం ఎంజీఎన్ఆర్ఈజిఏ పేరును రాజకీయ స్వార్థం కోసం మార్చడం బీజేపీ ప్రభుత్వపు నిరంకుశ ధోరణికి నిదర్శనమన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ పేరును తొలగించాలనే ఉద్దేశంతోనే ఈ కుట్ర పన్నారని ఆరోపించారు. దివంగత ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ నేతృత్వంలో ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాన్ని కించపరిచే ప్రయత్నం చేయడం పూర్తిగా ప్రజావ్యతిరేక చర్య అని



తీవ్రంగా ఖండించారు. ఎంజీఎన్ఆర్ఈజీఏ పథకాన్ని రద్దు చేయాలన్నా, పేరు మార్చాలన్నా కాంగ్రెస్ పార్టీ అంగీకరించదని, పేదల హక్కుల కోసం దేశవ్యాప్తంగా పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా తోట దేవీ ప్రసన్న మాట్లాడుతు.. పథకాల పేర్లు మార్చితే ప్రజల ఆకలి తీరదని, ఇది ప్రజలను మభ్య పెట్టే బీజేపీ ప్రభుత్వ రాజకీయ నాటకమని మండిపడ్డారు. అధికార అహంకారంతో అమలు చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలు తిప్పికొట్టాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల హక్కులు, సంక్షేమ పథకాలను కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలబడి చివరి వరకు పోరాడుతుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా కాంగ్రెస్ నాయకులు, మహిళలు, యువకులు, అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని నిరసనకు మద్దతు తెలిపారు.




## శబరిమల అయ్యప్ప స్వామి యాత్ర విజయవంతం – మల్లూరు హేమాచల లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో అన్నప్రసాద వితరణ

- **పెరక సంగం ప్రధాన కార్యదర్శి ధర్మపురి శ్రీనివాస్**

**మంగపేట డిసెంబర్ 21డీడీ వార్త**

మంగపేట మండలం మల్లూరు గ్రామంలో గల ప్రసిద్ధ శ్రీ మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మి నరసింహ స్వామి ఆలయం లో, శబరిమల అయ్యప్ప స్వామి ఆలయం దర్శనం, అయ్యప్ప స్వామి యాత్ర విజయవంతంగా ముగిసిన సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో భక్తులకు అయ్యప్ప స్వామి అన్నప్రసాద వితరణ కార్యక్రమంను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో అయ్యప్ప భక్తులు, గ్రామస్థులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు.



## యేసుక్రీస్తు మార్గం సమస్త మానవాళికి ఆదర్శం: పైడిపల్లి కిషోర్

**బోనకల్,డిసెంబర్21,(డీడీ9 వార్త):**

క్రీస్తు మార్గం మానవాళికి ఆదర్శమని పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్ అన్నారు,ఆదివారం తెలుగు బాప్టిస్ట్ చర్చిలో సంఘుస్తులు దైవ సేవకులు సదానంద్ పాల్ ఏర్పాటు చేసిన ఏకగ్రీవ సర్పంచి అనిత సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏసుక్రీస్తు పుట్టుకను పురస్కరించుకొని గ్రామంలోని నిరుపేదలకు చీరలు పంపిణీ చేయడం సంతోషం ఇచ్చిందన్నారు, సాధ్యమైనంత వరకు గ్రామ అభివృద్ధిలో తమ వంతు కృషి చేస్తామని, ప్రజా సేవలోనే కొనసాగుతామని ఆయన అన్నారు, అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచారు,ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## కారు బోల్తా

**కాటారం డిసెంబర్ 21 ( డిడి 9వార్త )**

భూపాలపల్లి జిల్లా కాటారం పోలీస్ స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారి పై ఆదివారం నాడు కారు బోల్తా పడిన సంఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. టిజి 22 3319 నెంబరు కలిగిన స్విఫ్ట్ డిజైర్ కారులో మంథని ప్రాంతానికి చెందిన వారు మేడారం దైవ దర్శనానికి వెళ్తున్న క్రమంలో కమలాపూర్ కు సమీపంలో కారు అదుపు తప్పి బోల్తా అడవిలోకి దూసుకెళ్లి బోల్తా కొట్టింది.



ప్రమాద సమయంలో కారులో అయిదుగురు ప్రయాణిస్తుండగా అందులో తుమ్మల సౌజన్య 40, సునీత 10 లకు తీవ్ర గాయాలు కాగా వారిని మెరుగైన వైద్య చికిత్స లకోసం వరంగల్ కు తరలించారు. ప్రమాద సంఘటన పై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.